TELANGANA RISING
CURE - PURE - RARE

www.hamsakalam.com
PRGI: TGTEL/26/A3129
సంచలన తెలుగు దినపత్రిక
హంస కలం వార్త
HAMSA KALAM VARTA
చీఫ్ ఎడిటర్: వడ్ల మధుసూదన్ చారి



EDITOR :VADLA MADHUSUDHAN CHARY MEDCHAL /MALKAJGIRI VOLUME:1 ISSUE:68 SATURDAY , JULY 18,2026 PAGES:8 COST: 4 /-

ఎడిటర్ : వడ్ల మధుసూదన చారి మేడ్చల్ /మల్కాజిగిరి సంపుటి : 1 సంచిక : 68 శనివారం 18 జూలై 2026 పేజీలు :8 వెల: 4/-



# ముగిసిన క్యాబినెట్ సమావేశం

●క్యాబినెట్ కీలక నిర్ణయాలు.. ●ధరణిపై సిట్ వేయాలని నిర్ణయం.. ●సిట్ ఏర్పాటుకు ప్రభుత్వం కసరత్తు..

హంసకలం వార్త : తెలంగాణ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ప్రారంభమైన మంత్రివర్గ సమావేశం ముగిసింది. దాదాపు మూడు గంటల పాటు సాగిన ఈ సమావేశంలో పలు అంశాలపై మంత్రులు చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ధరణి, నీటిపారుదల ప్రాజెక్టులు, బుల్లెట్ ట్రైన్, డిగ్రీ కళాశాలల్లో పోస్టుల భర్తీ, ఇందిరమ్మ ఇళ్లు, గ్రామ పంచాయతీల ఆదాయం వంటి అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చాయి. ఈ సమావేశంలో దేవాదుల, చిన్న కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టుల అంచనా వ్యయాలను పెంచాలని క్యాబినెట్ నిర్ణయించింది. అలాగే జగిత్యాల జిల్లాలోని మిగతా2లో

# హైదరాబాద్‌లో దారుణం..

## మైనర్‌తో అసభ్య ప్రవర్తన..



●మైనర్ బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తి
●సీసీటీవీలో చూసి దాడి చేసిన స్థానికులు, కుటుంబసభ్యులు
●ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిందితుడి మృతి
●దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేసిన పోలీసులు

హంసకలం వార్త :హైదరాబాద్‌లోని కుల్సుంపురలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. మైనర్ బాలికతో అసభ్యంగా ప్రవర్తించా డన్న ఆరోపణలతో స్థానికులు దాడి చేయడంతో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మిగతా2లో

# న్యాయవాదుల సంక్షేమానికి తెలంగాణ భేష్

## సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ప్రశంసలు..



హంసకలం వార్త : న్యాయవాదుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ ప్రశంసించారు. న్యాయవాదుల సంక్షేమ నిధిని రూ.100 కోట్లతో ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. న్యాయవాదుల సంక్షేమానికి సంబంధించి తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో దాఖలు చేసిన అఫిడవిట్‌పై విచారణ సందర్భంగా సీజేఐ ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న న్యాయవాదుల మిగతా2లో

## బీఆర్ఎస్ 'యువ సంగ్రామ సభ'కు షరతులతో

# హైకోర్టు గ్రీన్ సిగ్నల్




-రేపటి బీఆర్ఎస్ 'యువ సంగ్రామ సభ'కు హైకోర్టు అనుమతి
-శనివారం సరూర్‌నగర్ స్టేడియంలో భారీ బహిరంగ సభ
-పోలీసులు అనుమతి నిరాకరించడంతో కోర్టును ఆశ్రయించిన బీఆర్ఎస్
-శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా నిర్వహించుకోవాలని స్పష్టమైన షరతులు

హంసకలం వార్త :భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) శనివారం హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన 'యువ సంగ్రామ సభ'కు తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన అనుమతి మంజూరు చేసింది. సరూర్ నగర్ స్టేడియంలో జరగనున్న ఈ సభకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో, మిగతా2లో

# ఉద్యోగులు, పెన్షనర్లకు గుడ్ న్యూస్

# నగదు రహిత వైద్య సేవల ప్రారంభం..

హంసకలం వార్త

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న నగదు రహిత వైద్య సేవల పథకాన్ని ప్రారంభించింది. దీనిని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చీజుహ్ పోర్టల్, డిజిటల్ హెల్త్ కార్డులు,EHCT ట్రస్ట్ డీడ్‌ను మంత్రులు ఆవిష్కరించారు. ఈ పథకం ద్వారా మొత్తం 17.88 లక్షల మందికి ఆరోగ్య భద్రత లభించనుంది. రాష్ట్రవ్యాప్తంగా 886 ప్రైవేట్, 114 ప్రభుత్వ ఆస్పత్రుల్లో లబ్ధిదారులకి నగదు రహిత చికిత్స పొందే అవకాశం కల్పించారు. అపోలో, యశోద, కిమ్స్, మెడికవర్, కేర్, కామినేని, కాంటినెంటల్, స్టార్, బసవతారకం వంటి కార్పొరేట్ ఆస్పత్రుల్లోనూ సేవలు పొందొచ్చు. మొత్తం 1,816




వైద్య, శస్త్రచికిత్స ప్యాకేజీలను ఈ పథకం ద్వారా అమలు చేయనున్నారు. ప్రీ-ఆథరైజేషన్ నుంచి క్లెయిమ్ సెటిల్‌మెంట్ వరకు ప్రక్రియ మొత్తం పూర్తిగా డిజిటల్ విధానంలో మిగతా2లో

# పార్లమెంట్‌లో 'వందేమాతరం' బిల్లు..

## అవమానిస్తే మూడేళ్ల జైలు శిక్షకు ప్రతిపాదన



హంసకలం వార్త

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో పలు కీలక బిల్లులను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. వాటిలో అత్యంత చర్చనీయాంశంగా మారిన 'జాతీయ గౌరవానికి అవమానాల నివారణ (సవరణ) బిల్లు, 2026' కూడా ఒకటిగా పేర్కొంటున్నారు. ఈ బిల్లు అమల్లోకి వస్తే, 'వందేమాతరం' గీతాన్ని అవమానించడం, ఆలపించడాన్ని, వాయించడాన్ని ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవడం శిక్షార్హమైన నేరంగా పరిగణించే అవకాశం ఉంది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో పలు మిగతా2లో

# డ్రగ్స్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కుమారుడు.. పాజిటివ్‌గా నిర్ధారణ



-డ్రగ్స్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కుమారుడి విచారణ
-గంజాయి వాడినట్లు పరీక్షలో తేలిందన్న పోలీసులు
-ఈ వార్తలను తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్సీ వెంకట్రామ్ రెడ్డి
-ఎన్డీపీఎస్ యాక్ట్ కింద నోటీసులు జారీ

హంసకలం వార్త : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, మాజీ ఐఏఎస్ అధికారి కె. వెంకట్రామ్ రెడ్డి కుమారుడు భరత్ రాజ్ రెడ్డి డ్రగ్స్ కేసులో పోలీసుల విచారణను ఎదుర్కొన్నాడు. పరీక్షల్లో అతడు గంజాయి సేవించినట్లు తేలిందని పోలీసులు పేర్కొంటు ండగా, ఈ వార్తలను అతడి తండ్రి వెంకట్రామ్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. డ్రగ్స్ సరఫరాదారుల కాంటాక్ట్ లిస్టులో మిగతా2లో

# ఓటర్ల జాబితా సవరణ తెలంగాణలో 60 శాతం డిజిటలైజేషన్ పూర్తి




●తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ వేగవంతం
●రాష్ట్రవ్యాప్తంగా 60 శాతం డిజిటలైజేషన్ పూర్తయినట్టు వెల్లడి
●గ్రామీణ ప్రాంతాల్లో 80, పట్టణాల్లో 45 శాతం పురోగతి
●సంగారెడ్డి జిల్లాలో క్షేత్రస్థాయిలో సమీక్షించిన ఎన్నికల కమిషనర్
●గడువు పొడిగింపును దృష్టిలో ఉంచుకోవాలని అధికారులకు ఆదేశం

తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ఇప్పటివరకు 60 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సుదర్శన్ రెడ్డి

# ఉద్యోగులు, పెన్షనర్లకు గుడ్ న్యూస్..

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న నగదు రహిత వైద్య సేవల పథకాన్ని ప్రారంభించింది. దీనిని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చీజుఎూ పోర్టల్, డిజిటల్ హెల్త్ కార్డులు, జుఎజు ట్రస్ట్ డీడ్‌ను మంత్రులు ఆవిష్కరించారు. ఈ పథకం ద్వారా మొత్తం 17.88 లక్షల మందికి ఆరోగ్య భద్రత లభించనుంది. రాష్ట్రవ్యాప్తంగా 886 ప్రైవేట్, 114 ప్రభుత్వ ఆస్పత్రుల్లో లబ్ధిదారులకి నగదు రహిత చికిత్స పొందే అవకాశం కల్పించారు. అపోలో, యశోద, కిమ్స్, మెడికవర్, కేర్, కామినేని, కాంటినెంటల్, స్టార్, బసవతారకం వంటి కార్పొరేట్ ఆస్పత్రుల్లోనూ సేవలు పొందొచ్చు. మొత్తం 1,816 వైద్య, శస్త్రచికిత్స ప్యాకేజీలను ఈ పథకం ద్వారా అమలు చేయనున్నారు. ప్రీ–ఆథరైజేషన్ నుంచి క్లెయిమ్ సెటిల్‌మెంట్ వరకు ప్రక్రియ మొత్తం పూర్తిగా డిజిటల్ విధానంలో కొనసాగనుంది. ఉద్యోగులు, పెన్షనర్ల భాగస్వామ్యంతో జుఎజు ట్రస్ట్ ద్వారా దీన్ని అమలు చేయనున్నారు. ఉద్యోగుల కంట్రిబ్యూషన్‌కు సమానంగా ప్రభుత్వం కూడా వాటా ఇవ్వనుంది. దీని అమలు కోసం రాష్ట్రంలో ప్రస్తుతం 12 వెల్‌నెస్ సెంటర్లు ఉండగా.. త్వరలో మరో 24 వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నారు. ఇకపై ప్రతి వెల్‌నెస్ సెంటర్‌ను ప్రభుత్వ జనరల్ ఆస్పత్రితో అనుసంధానం చేయనున్నారు. దీని ద్వారా నాణ్యమైన, పారదర్శక, సుస్థిర వైద్య సేవలను ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు అందించే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగు వేసినట్లైంది.

## బీఆర్ఎస్ 'యువ సంగ్రామ సభ'కు షరతులతో హైకోర్టు గ్రీన్ సిగ్నల్

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) శనివారం హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన 'యువ సంగ్రామ సభ'కు తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన అనుమతి మంజూరు చేసింది. సరూర్‌నగర్ స్టేడియంలో జరగనున్న ఈ సభకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో, బీఆర్ఎస్ శుక్రవారం హైకోర్టును ఆశ్రయించింది. లంచ్ మోషన్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా సభ నిర్వహించాలని స్పష్టం చేస్తూ అనుమతించింది. ఎన్నికల సమయంలో యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఈ సభను నిర్వహిస్తోంది. ముఖ్యంగా ప్రియాంక గాంధీ ప్రకటించిన 'యూత్ డిక్లరేషన్' అమలు, నిరుద్యోగ సమస్య, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో జాప్యం వంటి అంశాలను ఈ సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని పార్టీ లక్ష్యంగా పెట్టుకుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించనున్నారు. కోర్టులో విచారణ సందర్భంగా, ఇంటెలిజెన్స్ నివేదికల ప్రకారం శాంతిభద్రతల సమస్యలు తలెత్తవచ్చని, పార్కింగ్ సౌకర్యం కూడా సరిగా లేదని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం, 17 రోజుల క్రితమే దరఖాస్తు చేసుకున్నా ఎందుకు నిర్ణయం తీసుకోలేదని అధికారులను ప్రశ్నించింది. చివరికు, రోడ్లను దిగ్బంధించడం లేదా రెచ్చగొట్టే చర్యలకు పాల్పడకుండా సభను శాంతియుతంగా నిర్వహించాలని బీఆర్ఎస్‌కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

# ముగిసిన క్యాబినెట్ సమావేశం..

హైదరాబాద్: తెలంగాణ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ప్రారంభమైన మంత్రివర్గ సమావేశం ముగిసింది. దాదాపు మూడు గంటల పాటు సాగిన ఈ సమావేశంలో పలు అంశాలపై మంత్రులు చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ధరణి, నీటిపారుదల ప్రాజెక్టులు, బుల్లెట్ ట్రైన్, డిగ్రీ కళాశాలల్లో పోస్టుల భర్తీ, ఇందిరమ్మ ఇళ్లు, గ్రామ పంచాయతీల ఆదాయం వంటి అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చాయి. రిఈ సమావేశంలో దేవాదుల, చిన్న కాళేశ్వరం, పాలమూరు–రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టుల అంచనా వ్యయాలను పెంచాలని క్యాబినెట్ నిర్ణయించింది. అలాగే జగిత్యాల జిల్లాలోని డిగ్రీ కళాశాలలో పలు పోస్టుల భర్తీకి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. సంగారెడ్డి జిల్లా పఠాన్‌చెరులో ఇందిరమ్మ ఇళ్ల కోసం భూమి కేటాయింపునకు క్యాబినెట్ పచ్చజెండా ఊపింది. బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్ మార్పునూ మంత్రివర్గం ఆమోదించింది. తెలంగాణ పంచాయతీ రాజ్–2018 చట్ట సవరణకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గ్రామ పంచాయతీల సొంత ఆదాయం ట్రెజరీలో కాకుండా ఇకపై నేరుగా జీపీ బ్యాంకు ఖాతాలోనే జమయ్యేలా 70(3) సెక్షన్ సవరణకు పచ్చజెండా ఊపింది. ఈ మేరకు త్వరలో ఆర్డినెన్స్ జారీ చేసే అవకాశం ఉంది. ముఖ్యంగా ధరణి పోర్టల్ అక్రమాలపై ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేయాలని క్యాబినెట్ నిర్ణయించింది. ధరణి ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు జరిగిన అక్రమాలపై సిట్ ద్వారా దర్యాప్తు చేయించాలని తీర్మానించింది.

**సిట్ ఏర్పాటుకు ప్రభుత్వం కసరత్తు..**

మరోవైపు, మంత్రిమండలి నిర్ణయంతో సిట్ ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. సిట్ ద్వారా భూ రికార్డుల మార్పులు, అక్రమ మ్యుటేషన్లపై విచారణ చేపట్టాలని భావిస్తోంది. ప్రభుత్వ, అసైన్డ్, వక్ఫ్, దేవాదాయ భూముల లావాదేవీలపైనా ప్రత్యేక దృష్టి సారించనుంది. అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. అవసరమైతే మాజీ అధికారులు, బాధ్యులకు నోటీసులు జారీ చేయాలని భావిస్తోంది. సాంకేతిక అంశాలపై నిపుణుల సహకారంతో దర్యాప్తు చేపట్టాలని నిర్ణయించింది. ధరణి ద్వారా జరిగిన భూ వివాదాలన్నింటిపైనా వివరాల సేకరణకు కసరత్తు చేస్తోంది. అక్రమంగా లబ్ధి పొందిన వారిపై కేసులు నమోదు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఫిర్యాదులు, సంబంధిత పత్రాల పరిశీలనను ప్రారంభించాలని తీర్మానించింది. ఈ మేరకు సిట్ ద్వారా ధరణి అక్రమాలపై వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడానికి ప్రభుత్వం ప్రయత్నాలను ముమ్మరం చేసింది.

## ఓటర్ల జాబితా సవరణ: తెలంగాణలో 60 శాతం డిజిటలైజేషన్ పూర్తి

తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ఇప్పటివరకు 60 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. ఈ ప్రక్రియ గ్రామీణ ప్రాంతాల్లో 80 శాతం పూర్తి కాగా, పట్టణ ప్రాంతాల్లో 45 శాతం మేర పురోగతి సాధించిందని ఆయన తెలిపారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని సుల్తాన్‌పూర్, ఐలాపూర్, పటాన్‌చెరు ప్రాంతాల్లో బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌ఓలు) నిర్వహిస్తున్న ప్రత్యేక సవరణ క్యాంపులను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి ఆయన శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా సవరణ ప్రక్రియ జరుగుతున్న తీరును బీఎల్‌ఓలను అడిగి తెలుసుకున్నారు. శిబిరాల వద్ద ఉన్న వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కమిషనర్ మాట్లాడారు. వారికి పార్టీలు తరఫున గుర్తింపు కార్డులు జారీ అయ్యాయా అన్న అంశంపై ఆరా తీశారు. రాజకీయ పార్టీల ఏజెంట్లు, బీఎల్‌ఓల సమన్వయంతో ఈ ప్రక్రియ కొనసాగుతోందని పేర్కొన్నారు. పొడిగించిన గడువును దృష్టిలో ఉంచుకుని సవరణ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఎన్యూమరేషన్ ఫారాలు అందుబాటులో లేని పక్షంలో, వాటిని వెంటనే సూపర్ వైజర్ల నుంచి సేకరించాలని ఆయన ఆదేశించారు.

# పార్లమెంట్‌లో 'వందేమాతరం' బిల్లు..

తెలంగాణ పత్రిక ప్రతినిధి: పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో పలు కీలక బిల్లులను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. వాటిలో అత్యంత చర్చనీయాం శంగా మారిన 'జాతీయ గౌరవానికి అవమానాల నివారణ (సవరణ) బిల్లు, 2026' కూడా ఒకటిగా పేర్కొంటున్నారు. ఈ బిల్లు అమల్లోకి వస్తే, 'వందేమాతరం' గీతాన్ని అవమానించడం, ఆలపించడాన్ని, వాయించడాన్ని ఉద్దేశపూర్వ కంగా అడ్డుకోవడం శిక్షార్హమైన నేరంగా పరిగణించే అవకాశం ఉంది.పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో పలు కీలక బిల్లులను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. వాటిలో అత్యంత చర్చనీయాంశంగా మారిన 'జాతీయ గౌరవానికి అవమానాల నివారణ (సవరణ) బిల్లు, 2026' కూడా ఒకటిగా పేర్కొంటున్నారు. ఈ బిల్లు అమల్లోకి వస్తే, 'వందేమాతరం' గీతాన్ని అవమానించడం, ఆలపించడాన్ని, వాయిం చడాన్ని ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవడం శిక్షార్హమైన నేరంగా పరిగణించే అవకాశం ఉంది. ప్రతిపాదిత బిల్లు ప్రకారం, ప్రస్తుతం జాతీయ గీతం 'జనగణమన'కు ఉన్న చట్టపరమైన రక్షణ తరహాలోనే 'వందేమాతరం'కు కూడా రక్షణ కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. నేరం రుజువైతే గరిష్ఠంగా మూడేళ్ల జైలు శిక్ష, జరిమానా లేదా రెండూ విధించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ బిల్లును కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజ్యసభలో ప్రవేశపెట్టే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇప్పటికే ప్రభుత్వ కార్యక్రమాల్లో వందేమాతరం గీతాన్ని ఆలపించడం, వాయించడం సంబంధించి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు మార్గదర్శకాలు జారీ చేసిన నేపథ్యంలో, ఇప్పుడు దీనికి చట్టబద్ధత కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఈ బిల్లుతో పాటు ఆదాయపు పన్ను సవరణలు, న్యాయవ్యవ స్థకు సంబంధించిన పలు కీలక బిల్లులను కూడా ప్రభుత్వం తీసుకురానున్నట్లు సమాచారంఈ బిల్లుకు పార్లమెంట్ ఉభయ సభల ఆమోదం లభిస్తే, జాతీయ పతాకం, జాతీయ గీతం, రాజ్యాంగం వంటి ఇతర జాతీయ చిహ్నాలకు ఉన్న చట్టపరమైన రక్షణ మాదిరిగానే 'వందేమాతరం'కు కూడా ప్రత్యేక రక్షణ లభించే అవకాశం ఉంది. అయితే, బిల్లు అధికారికంగా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన తర్వా తే తుది నిబంధనలు, శిక్షలపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం ఈ ప్రతిపాదన రాజకీయంగా, న్యాయపరంగా విస్తృత చర్చకు దారితీసే అంశంగా మారే కనిపిస్తున్నాయి

## హైదరాబాద్‌లో దారుణం.. మైనర్‌తో అసభ్య ప్రవర్తన..

హైదరాబాద్‌లోని కుల్సుంపురలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. మైనర్ బాలికతో అసభ్యంగా ప్రవర్తించాడన్న ఆరోపణలతో స్థానికులు దాడి చేయడంతో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వివరాల్లోకి వెళితే.. కుల్సుంపుర పోలీస్ స్టేషన్ పరిధిలోని డబుల్ బెడ్రూం సముదాయంలో నివాసముండే అబ్దుల్ అజీజ్ అనే వ్యక్తి, నిలోఫర్ ఆసుపత్రి వద్ద టీ అమ్ముతూ జీవనం సాగిస్తున్నాడు. అదే ప్రాంతంలో నివసించే 9 ఏళ్ల బాలిక పట్ల ఇటీవల అతను అనుచితంగా ప్రవర్తించాడు. బాలికకు ముద్దులు పెట్టి, ఆమె ప్రైవేట్ భాగాలను తాకినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డ్ కావడంతో అది చూసిన బాలిక కుటుంబసభ్యులు, స్థానికులు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. ఆవేశంతో అజీజ్‌పై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన అతడిని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ నిన్న రాత్రి అజీజ్ మృతిచెందాడు. ఈ ఘటనపై కుల్సుంపుర పోలీసులు కేసు నమోదు చేశారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని దాడికి పాల్పడిన వారిని గుర్తించి, కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు.

## న్యాయవాదుల సంక్షేమానికి తెలంగాణ భేష్

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న న్యాయవాదుల సంక్షేమ పథకాల వివరాలను సీజేఐ ధర్మాసనానికి అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సంక్షేమం కోసం తెలంగాణ అడ్వకేట్స్ వెల్ఫేర్ ట్రస్ట్ ద్వారా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ప్రభుత్వం అఫిడవిట్‌లో పేర్కొంది. కెనరా బ్యాంకులో రూ.100 కోట్ల శాశ్వత కార్పస్ ఫండ్‌ను ఏర్పాటు చేశామని, దీనిపై వచ్చే వడ్డీ ద్వారా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపింది. అలాగే 2022 నుంచి 2026 వరకు న్యాయవాదుల సంక్షేమ ట్రస్ట్‌కు అదనంగా రూ.7 కోట్ల నిధులను కేటాయించినట్లు వెల్లడించింది. రాష్ట్రంలో సుమారు 50 వేల మంది న్యాయవాదుల కుటుంబాలకు ఉచిత ఆరోగ్య, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వివరించింది. ప్రతి న్యాయవాది కుటుంబానికి రూ.2లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా సౌకర్యం అందిస్తున్నామని ప్రభుత్వం పేర్కొంది. అలాగే ప్రమాదవశాత్తు న్యాయవాది మరణిస్తే ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు రూ.10 లక్షల వ్యక్తిగత ప్రమాద బీమా అమలు చేస్తున్నట్లు తెలిపింది. ఈ బీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే పూర్తిగా భరిస్తోందని, దేశంలో న్యాయవాదుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ ముందంజలో ఉందని అఫిడవిట్‌లో పేర్కొంది. కాగా, మహిళా న్యాయవాదులకు కోర్టుల్లో కనీస సదుపాయాలు కల్పించే అంశంపై సమీక్ష నిర్వహించి నివేదిక సమర్పించాలని అడ్వకేట్ జనరల్‌ను సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ఆదేశించారు. మహిళా న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారికి అవసరమైన మౌలిక వసతులపై వివరాలు సేకరించాలని సూచించారు. ఈ మేరకు సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ నంబర్ 770/2026 విచారణ సందర్భంగా తెలంగాణ న్యాయశాఖ కార్యదర్శి బి.పాపిరెడ్డి ఈ అఫిడవిట్‌ను సమర్పించారు. ఈ సందర్భంగా న్యాయవాదుల వైద్య అత్యవసరాలు, కుటుంబ భద్రత, ఆర్థిక సహాయానికి తెలంగాణ అడ్వకేట్స్ వెల్ఫేర్ ట్రస్ట్ నిరంతరం పనిచేస్తోందని అఫిడవిట్‌లో ప్రభుత్వం తెలిపింది. భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలను విస్తరించే ప్రణాళికలు ఉన్నాయనీ వెల్లడించింది.

## డ్రగ్స్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కుమారుడు.. పాజిటివ్‌గా నిర్ధారణ?

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, మాజీ ఐఏఎస్ అధికారి కె. వెంకట్రామ్ రెడ్డి కుమారుడు భరత్ రాజ్ రెడ్డి డ్రగ్స్ కేసులో పోలీసుల విచారణను ఎదుర్కొన్నాడు. పరీక్షల్లో అతడు గంజాయి సేవించినట్లు తేలిందని పోలీసులు పేర్కొంటుండగా, ఈ వార్తలను అతడి తండ్రి వెంకట్రామ్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. డ్రగ్స్ సరఫరాదారుల కాంటాక్ట్ లిస్టులో భరత్ రాజ్ పేరు ఉండటంతో మంగళహాట్ పోలీసులు జూలై 16న అతడిని విచారణకు పిలిచారు. విచారణలో భాగంగా నిర్వహించిన వైద్య పరీక్షల్లో అతడు గంజాయి సేవించినట్లు నిర్ధారణ అయిందని పోలీసు వర్గాలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలో, నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ (ఎన్‌డీపీఎస్) యాక్ట్‌లోని సెక్షన్ 27(బి) కింద వినియోగదారుడిగా పరిగణిస్తూ అతడికి నోటీసులు జారీ చేశారు. తాను స్వచ్ఛందంగా డ్రగ్స్ పునరావాస కేంద్రంలో చికిత్స పొందుతానని భరత్ రాజ్ పోలీసులకు తెలిపినట్లు సమాచారం. అయితే, ఈ ఆరోపణలను ఎమ్మెల్సీ వెంకట్రామ్ రెడ్డి పూర్తిగా తోసిపుచ్చారు. తన కుమారుడిని అరెస్ట్ చేశారని, అతను డ్రగ్స్ తీసుకున్నాడని వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని, నిరాధారమైనవని ఆయన ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. పోలీసులు కేవలం ప్రాథమిక విచారణలో భాగంగా వివరాలు సేకరించారని, ఎటువంటి ఆధారాలు లభించలేదని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం 'ఈగిల్' (ఎలైట్ యాక్షన్ గ్రూప్ ఫర్ డ్రగ్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్) వంటి ప్రత్యేక విభాగాలతో కఠిన చర్యలు తీసుకుంటున్న తరుణంలో ఈ ఘటన ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రస్తుతం ఈ కేసులో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. డ్రగ్స్ నెట్‌వర్క్‌తో ఉన్న ఇతర సంబంధాలపై అధికారులు లోతుగా ఆరా తీస్తున్నారు.

# సంపాదకీయం

## రాజ్యాంగబద్ధంగా ఐదు ఆర్థికహక్కులు

కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగం ప్రమాదంలో పడిందన్నది ఒక ప్రధాన చర్చగా మారింది. ప్రతిపక్షాలు తమ ఆరోపణలకు రుజువుగా-- సుప్రీంకోర్టు కొన్ని కేసుల విషయంలో ఇస్తున్న తీర్పులను, ఎలక్షన్ కమిషన్ వ్యవహారశైలిని, విపక్ష నేతలపై ఈడీ చేస్తున్న దాడులను పేర్కొంటున్నాయి. అయితే రాజ్యాంగంపై జరుగుతున్న దాడిని వీటికి పరిమితం చేస్తే అది పాక్షికమే. రాజ్యాంగం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో వ్యక్తమవుతున్న నిర్లక్ష్యాన్ని, దానికి గల కారణాలను పరిశీలించకపోతే రాజ్యాంగంపై దాడి సమగ్రంగా అర్థం కాదు. "జనవరి 26, 1950 నుంచి మనం వైరుధ్యభరితమైన సమాజంలోకి అడుగుపెట్టబోతున్నాం" అని రాజ్యాంగసభలో అంబేద్కర్ హెచ్చరించారు. "మన సామాజిక, ఆర్థిక జీవనంలో ఎన్నో వ్యత్యాసాలు, అసమానతలు ఉన్నాయి. ఈ అసమానతల కారణంగా ఒక వ్యక్తి-- ఒక ఓటు-- ఒకే విలువ అనే సూత్రం నిరాకరించబడుతున్నది. ఈ విలువను ఇలాగే చాలాకాలంపాటు నిరాకరిస్తూపోతే మనం కష్టపడి తెచ్చుకున్న రాజకీయ ప్రజాస్వామ్యాన్ని చేజేతులా ప్రమాదంలో పడవేసుకున్నట్టే" అని ఆయన అన్నారు. ఇలా జరగకుండా ఉండాలంటే అంబేద్కర్ చెప్పినట్టుగా తరతరాలుగా కొనసాగుతున్న అసమానతలను తొలగించాలి. రాజ్యాంగ ఆశయం కూడా ఇదే. అందుకే రాజ్యాంగంలోని పీఠిక ప్రతి పౌరుడికీ సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని హామీ ఇస్తూ హోదాలోనూ అవకాశాల్లోనూ సమానత్వాన్ని లక్ష్యంగా ప్రకటించింది. అంటే సామాజిక న్యాయాన్ని రాజ్యాంగపు మౌలిక లక్ష్యంగా ప్రకటించింది. ఈ మౌలిక లక్ష్యంలో భాగంగా ప్రతి పౌరుడూ గౌరవంగా జీవించాలని ఆర్టికల్ 21 ప్రతిపాదిస్తున్నది. ప్రజల శ్రేయస్సును పెంపొందించేందుకు సామాజిక వ్యవస్థను మార్చాలని; వ్యక్తుల మధ్య, వర్గాల మధ్య ఆదాయ అసమానతలను తగ్గించడానికి ప్రయత్నించాలనీ ఆర్టికల్ 38(1), (2) చెబుతున్నాయి. అక్కడే ఆగకుండా ఇంకా ముందుకువెళ్లి సహజ వనరులపై యాజమాన్యం, నియంత్రణ ప్రజలకు కలిగించాలనీ సంపద, ఉత్పత్తి సాధనాలను వికేంద్రీకరించేలా ఆర్థిక వ్యవస్థను నిర్వహించాలనీ ఆర్టికల్ 39(బి), (సి) ఆదేశిస్తున్నాయి. ఈ రకంగా పౌరుల మధ్య అసమానతలు లేని సమాజాన్ని అవి నిర్దేశిస్తున్నాయి. అందుకే ఈ రాజ్యాంగ అవతరణతో దీర్ఘకాలిక విప్లవం ప్రారంభమైందని మార్క్సిస్టు ఆర్థికవేత్త ప్రొఫెసర్ ప్రభాత్ పట్నాయక్ పేర్కొన్నాడు. నిజమే, రాజ్యాంగం కంటే ముందునాటి సమాజంతో పోల్చినప్పుడు ఈ రాజ్యాంగం విప్లవ స్వభావాన్ని కలిగి ఉన్నదనటంలో ఎలాంటి సందేహం లేదు. కానీ ఆచరణలో జరిగిందేమిటి? ఏం జరిగిందంటే-- టాటా--బిర్లా ప్లాన్ అమల్లోకి వచ్చింది. రాజ్యాంగం ఆదేశించిన దానికి వ్యతిరేకమైన పరిస్థితులు ఉనికిలోకి వచ్చాయి. 1960లోనే ప్రణాళిక విధానం ద్వారా పోగుపడిన సంపద ఎవరిపరమైనదన్న ప్రశ్న ఎదురయింది. ఇందుకు ప్రొఫెసర్ పీసీ మహలనోబీస్ అధ్యక్షతన ఒక కమిటీ వేశారు. భారతదేశంలో ఇంతవరకు అమలైన ప్రణాళికలు ప్రైవేటు పెట్టుబడికి, మరీ ముఖ్యంగా అందులో భారీ ప్రైవేటు పెట్టుబడిదారుల అభివృద్ధికి దోహదపడ్డాయని, అందువల్ల సంపద కేంద్రీకరణ పెరిగిందని ఆ కమిటీ తేల్చింది. దీన్ని నిరోధించాలని ఎమ్ఆర్‌టీపీ చట్టాన్ని 1970లో తీసుకువచ్చారు. అయినప్పటికీ ఆ చట్టం పారిశ్రామిక కుటుంబాల దగ్గర సంపద పోగుపడే విధానాన్ని నిరోధించలేక, చిత్తుకాగితంగా మిగిలిపోయింది. మరీ ముఖ్యంగా 1991లో నూతన ఆర్థిక సంస్కరణలు అమల్లోకి వచ్చిన తర్వాత కనీవినీ ఎరగని స్థాయిలో సంపద పోగుపడటం, అసమానతలు మరింత పెరగటం కనబడుతుంది. 1990 నాటికి దేశంలోని 10 పారిశ్రామిక కుటుంబాల ఆస్తులు రూ.42 వేల కోట్లు ఉంటే, 2007 నాటికి ఒక్క ముకేశ్ అంబానీ ఆస్తే రూ.1లక్ష 44వేల కోట్లకు పెరిగింది. ఈ రకంగా టాటా--బిర్లాలు పోయి అంబానీ--అదానీల చరిత్ర ప్రారంభమైంది. ప్రస్తుతం దేశంలో.. సమాజంలో పైభాగంలో ఉన్న ఒక శాతం మంది దగ్గర 40 శాతం సంపద పోగుపడింది. అదే పైభాగంలో ఉన్న 10 శాతం వారి దగ్గర 65 శాతం సంపద ఉంటే, కింది భాగాన ఉన్న 50 శాతం ప్రజల దగ్గర కేవలం 3 నుంచి 6 శాతం సంపద మాత్రమే ఉంది. ఇక మధ్యలో ఉన్న 40 శాతం మంది ఆస్తులు 28 నుంచి 29 శాతంగా ఉన్నాయి. మొత్తం దేశ జనాభాలో 0.001 శాతంగా ఉన్న అపర కుబేరుల ఆస్తి 46 కోట్ల మంది జనాభా ఆస్తికి సమానంగా ఉంది. కవైపు ఈ రకమైన వ్యత్యాసాలు, అసమానతలు పెరుగుతూ ఉంటే, మరొకవైపు నేటికీ ప్రజలు కనీస అవసరాలను తీర్చుకోలేని స్థాయిలో ఉన్నారు. మానవ అభివృద్ధి అధ్యయన సంస్థ 2021లో రూపొందించిన నివేదిక ప్రకారం, 33.3శాతం ప్రజలు పేదరికంలో ఉన్నారు. అందువల్లనే మన దేశం ఆకలి సూచికలో ప్రపంచంలో 102వ స్థానంలో ఉంది. మంచినీరు, మరుగుదొడ్డి సౌకర్యాలు లేక పారిశుధ్య సమస్యలతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో 2200 క్యాలరీల కంటే తక్కువ తీసుకునే వారి నిష్పత్తి 1993--94 మధ్య 58 శాతం ఉంటే, 2011--12 మధ్య 68 శాతానికి పెరిగింది. సరైన పోషకాహారం లేక, వైద్య సౌకర్యాలు అందక అయిదేళ్లలోపు పిల్లలలో 5.4 లక్షల మంది మరణిస్తున్నారు. రాజ్యాంగ వ్యతిరేక విధానాలకు ఇంతకంటే రుజువులు అవసరం లేదు. ఈ నేపథ్యంలో ప్రొఫెసర్ ప్రభాత్ పట్నాయక్ అయిదు రకాల ఆర్థిక హక్కులు రాజ్యాంగబద్ధంగా కల్పించాలన్న చర్చను ముందుకు తెస్తున్నారు. ప్రతి పౌరుడికీ విద్య, వైద్యం, ఆహారం, ఉపాధి, సామాజిక భద్రత వంటి హక్కులకు రాజ్యాంగబద్ధమైన గ్యారెంటీ ఉండాలని ఆయన ప్రతిపాదిస్తున్నారు. అయితే ఈ ఆర్థిక హక్కులు తీర్చటానికి కావలసిన ఆర్థిక వనరులను దేశంలో పైభాగంలో ఉన్న 1 శాతం ధనికులపై రెండు శాతం సంపద పన్ను, వారసత్వ పన్ను విధించడం ద్వారా సమకూర్చుకోవచ్చని పట్నాయక్ సూచిస్తున్నారు. ఆయన పేర్కొన్న హక్కులకే పరిమితం కాకుండా రాజ్యాంగం ప్రకటించిన ప్రజాస్వామ్య పాలన అవకాశాల లోను, ఆర్థిక అవకాశాల లోను కూడా అన్ని సమూహాలకు తగిన అవకాశాలు, ప్రాతినిధ్యం ఉండాలి. ఎందుకంటే ఓటు హక్కు ద్వారా రాజకీయ సమానత్వం కనబడుతున్నప్పటికీ పార్లమెంటులోను, శాసనసభలోను ప్రాతినిధ్యం దగ్గర అదే రకమైన రాజకీయ సమానత్వం ఉండటం లేదు. రాజ్యాంగ పీఠిక "భారత ప్రజలమైన మేము" అని ప్రారంభమై అంతిమంగా "మాకు మేము సమర్పించుకుంటున్నాం" అని ముగుస్తుంది. కాబట్టి రాజ్యాంగ రక్షణ బాధ్యత అంతిమంగా ప్రజలదే.

# సీఎస్‌డీఎస్ భవిష్యత్తేమిటి?









ఉన్నత విద్యా సంస్థలకు వ్యతిరేకంగా కూడా బుల్డోజర్ న్యాయం అమలవుతోంది! న్యూఢిల్లీలోని 'అభివృద్ధి చెందుతున్న సమాజాల అధ్యయన కేంద్రం' (సెంటర్ ఫర్ ది స్టడీ ఆఫ్ డెవెలపింగ్ సొసైటీస్-- సీఎస్‌డీఎస్)కు ప్రభుత్వ ఆర్థిక సహాయంలో భారీ కోత విధించేందుకు ప్రభుత్వం పూనుకున్నట్టు ఈ నెల 10న వార్తలు వెలువడ్డాయి. సీఎస్‌డీఎస్ ఉనికిని రూపుమాపేందుకే ఆర్థిక సహాయం నిలిపివేతకు ప్రభుత్వం పూనుకున్నదనడంలో సందేహం లేదు. బుల్డోజర్ న్యాయంలో వలే ఇక్కడ కూడా చట్ట నియమాలను తలకిందులు చేయడం జరిగింది. నేర న్యాయ నిర్ణయం (క్రిమినల్ జస్టిస్) ఒక నిర్దిష్ట క్రమంలో ఉంటుంది: ఒక నేరం సంభవిస్తుంది; దానికి రుజువులు లభిస్తాయి; అవి సంశయాత్మకంగా ఉంటాయి; సంశయాలు విచారణకు దారి తీస్తాయి; విచారణ నేర నిర్ధారణకు, శిక్షకు దోహదం చేస్తుంది. సీఎస్‌డీఎస్ విషయంలో ఈ ప్రక్రియ ముందుగానే గుర్తించిన అపరాధిపై బహిరంగంగా నేరారోపణతో ప్రారంభమయింది. న్యాయ సమర్థనకు అవసరమైన సాకులు సృష్టించారు. శిక్షను ఇంకా అమలుపరచకపోయినా ముందుగానే నిర్ణయమయింది. సామాజిక శాస్త్రాల అధ్యయనం, పరిశోధనలతో సంబంధమున్న సంస్థలు, వ్యక్తులు అందరికీ హెచ్చరికగా ఉండేలా ఆ శిక్ష విస్తృత ప్రభావశీలంగా ఉంటుంది భారతీయ వైజ్ఞానిక శాస్త్రాలకు ముంబైలోని టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ (టీఐఎఫ్ఆర్), బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ (ఐఐఎస్‌సీ) ఎలాంటివో భారతీయ సామాజిక శాస్త్రాలకు సీఎస్‌డీఎస్ అలాంటిది. దేశంలోను, విశాల ప్రపంచంలోను అగ్రశ్రేణి మేధావిగా సుప్రసిద్ధుడైన రజనీ కొఠారి 1963లో స్థాపించిన ఈ ఉన్నత విద్యాసంస్థలో స్వతంత్ర భారతదేశ మొదటి రెండు తరాల విఖ్యాత సామాజిక శాస్త్రవేత్తలు ఎందరో అధ్యాపకులుగా ఉన్నారు. ఆర్థికవేత్తలు, ప్రస్తుత అధ్యాపకులను మినహాయిస్తే ఆ ప్రముఖుల జాబితాలో అశీస్ నంది, డి.ఎల్ శేఠ్, రామాశ్రయ్ రాయ్, గోపాల్ కృష్ణ, బషీరుద్దీన్ అహ్మద్, గిరి దేశింగ్‌కార్, సుధీర్ కాకర్, శివ్ విశ్వనాథన్, హర్ష్ సేథీ, సురేశ్ శర్మ, డి.ఆర్ నాగరాజ్, వి.బి సింగ్, రాజీవ్ భార్గవ, షయిల్ మాయారామ్, ఆదిత్య నిగమ్, అభయ్ దూబె తదితర మేధా దిగ్గజాలు ఉన్నారు. ఇంకా సుఖ్మొయ్ చక్రవర్తి, టి.ఎన్ మదన్, దీపక్ నయ్యర్, జేపీఎస్ ఓబరాయ్, మనోరంజన్ మొహంతి, పాట్రిషియా ఓబరాయ్, సుహాస్ పల్సీకర్ మొదలైన పండిత ప్రకాండులు కూడా సీఎస్‌డీఎస్ విస్తృత విద్యా కుటుంబంలోని వారే. రాజకీయాలు, సమాజం, సంస్కృతిపై మనదేశంలోను, ప్రపంచవ్యాప్తంగాను మేధా చర్చలలో సీఎస్‌డీఎస్ ఎందుకు ఒక ముఖ్య కేంద్రంగా ఉన్నదో ప్రస్తావిత అధ్యాపకుల జాబితా విశదం చేస్తుంది. ప్రచ్ఛన్నయుద్ధ కాల సైద్ధాంతిక సమరంలో సీఎస్‌డీఎస్ ఒక మార్క్సిస్టేతర ఆలోచనా స్రవంతికి పేరుపొందింది. మార్క్సిస్టు భావజాలాన్ని అదెప్పుడూ వ్యతిరేకించలేదు. సామాజిక శాస్త్రాలను వలసవాద ఆలోచనలు, ప్రభావాల నుంచి విముక్తం చేసే అజెండా సీఎస్‌డీఎస్ మేధా ప్రస్థానంలో ఒక ముఖ్య భాగం.

భారతీయ భాషలలో సామాజిక శాస్త్రాల అధ్యయనానికి పథ నిర్దేశం చేసింది కూడా సీఎస్‌డీఎస్ కావడం విశేషం. 1970 దశకంలో ఇందిర విధించిన ఎమర్జెన్సీని సీఎస్‌డీఎస్ తీవ్రంగా ప్రతిఘటించింది. అయితే 2014 నుంచి మారిన రాజకీయ పరిస్థితులలో ఈ సంస్థ ఉద్దేశపూర్వకంగానే తన రాజకీయ కార్యకలాపాలను తగ్గించుకున్నది. సీఎస్‌డీఎస్‌ను బుల్డోజర్ దాడికి ఎందుకు ఎంపిక చేసుకున్నారో అర్థం చేసుకోవడం కష్టం. భారత ప్రజాస్వామ్య రాజకీయాలు, ఓటింగ్ ప్రవర్తనను అధ్యయనం చేసేందుకు 1997లో సీఎస్‌డీఎస్ ప్రారంభించిన లోక్‌నీతి కార్యక్రమమే ప్రధాన కారణమని నేను భావిస్తున్నాను. సర్వేల నిర్వహణలో ప్రామాణిక పద్ధతులకు, సమాచార నివేదనలో పారదర్శకతకు ఎటువంటి మినహాయింపులు లేకుండా నిబద్ధమై ఉన్న ఆ పరిశోధనా కార్యక్రమం గత మూడు దశాబ్దాలుగా దేశ పరిపాలనపై ప్రజాభిప్రాయాన్ని తెలుసుకునేందుకు విశ్వసనీయమైన ఆధారంగా ఉన్నది. పాలకుల వ్యక్తిగత అభిప్రాయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా ఆ పరిశోధనా పద్ధతులను మార్చడం ఎట్టి పరిస్థితులలోను జరగదు. నిరంకుశ ప్రభుత్వాలు ఇటువంటి పరిశోధనలను హర్షించవు. ప్రజల్లో అశాంతి పెచ్చరిల్లుతున్న పరిస్థితులలో ఎన్నికల్లో అక్రమాలు చోటుచేసుకుంటున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నప్పుడు లోక్‌నీతి సర్వేలను పాలకులు సహిస్తారా? గతంలో సెంటర్ ఫర్ పాలసీ రీసెర్చ్‌ను తీవ్ర ఆంక్షలకు గురి చేసినట్టుగానే ప్రపంచవ్యాప్తంగా సామాజిక శాస్త్ర జగత్తులో పేరు ప్రతిష్ఠలు ఉన్న సీఎస్‌డీఎస్‌ను కూడా పూర్తిగా కట్టడి చేస్తే విద్యావేత్తలు, మేధావులకు ఒక గట్టి సందేశాన్ని పంపవచ్చని పాలకులు భావించి ఉంటారు. సీపీఆర్, సీఎస్‌డీఎస్‌ను లక్ష్యంగా చేసుకున్నప్పుడు ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించేవారికి ఎటువంటి భద్రత ఉండబోదు అన్నదే ఆ సందేశం. సీఎస్‌డీఎస్‌ను లక్ష్యంగా చేసుకున్నారు. దానిపై చర్యకు ఒక కారణాన్ని కనుగొనాలి. హాస్యాస్పదమైన అల్ప కారణమొకటి లభించింది. మహారాష్ట్రలో నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల ఓటర్ల సంఖ్యలో హెచ్చు తగ్గులు అసాధారణంగా ఉన్నాయంటూ సంబంధిత గణాంకాలను ప్రొఫెసర్ సంజయ్ కుమార్ ఆగస్టు 17, 2025న సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఓటర్ల సంఖ్య పెరుగుదల, తగ్గుదలను గణించడంలో తప్పులు జరిగాయి. ఇది గ్రహించిన ప్రొఫెసర్ సంజయ్ 48 గంటలలోనే జరిగిన తప్పుకు క్షమాపణ చెప్పి, సోషల్ మీడియా నుంచి ఆ గణాంకాల పోస్ట్‌ను తొలగించారు వాటి గురించి ఆయన ఎటువంటి రాజకీయ వ్యాఖ్యలు, వ్యంగ్య విమర్శలు చేయలేదు. చాలా సౌమ్య రీతిలో ఆ సమాచారాన్ని వెల్లడించారు. అప్పటికే 'ఓట్ చోరీ'పై ప్రతిపక్షం చేస్తున్న ప్రచారాన్ని సమర్థించేదిగా ఆ సమాచారం లేదు. ఒక పరిశోధనా కార్యక్రమ సమాచారాన్ని సంస్థాగతంగా వెల్లడించడం కూడా కాదది. ఏది ఏమైనా ఆ గణాంకాలలో తప్పు దొర్లిన మాట వాస్తవం. అయితే అది ఏమంత ప్రాధాన్యమున్నది కాదు. తప్పును గ్రహించిన వెంటనే దాన్ని సరిదిద్దుకోవడం జరిగిందన్నది గమనార్హం. సీఎస్‌డీఎస్‌పై చర్యకు మరో కారణం కూడా అధికార వర్గాలకు లభించింది. ఇదీ ఏమంత ప్రాధాన్యమున్న సమస్య కానేకాదు. ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) ప్రక్రియ అమలుపై నిర్వహించిన ఒక ఒపీనియన్ పోల్ ఫలితాలను సీఎస్‌డీఎస్ ఇటీవల వెల్లడించింది. ఎన్నికల సంఘం నిష్పాక్షికతపై ప్రజల విశ్వాసం గణనీయంగా తగ్గిందన్నది ఆ సర్వే ఫలితాల సారాంశం. ఈ ఒపీనియన్ పోల్ వెల్లడించిన విషయాలలో విస్మయం కలిగించేవి ఏవీ లేవు. అయితే బీజేపీ శ్రేణులు ప్రొఫెసర్ సంజయ్ సోషల్ మీడియా పోస్ట్‌ను, ఈ ఒపీనియన్ పోల్ ఫలితాలను తెలివిగా కలగలిపి సీఎస్‌డీఎస్‌పై విమర్శలకు ఉపక్రమించాయి. ఆ పార్టీ ట్రోల్ ఆర్మీ రంగంలోకి దిగింది. అలాగే విధేయ మీడియా కూడా. సీఎస్‌డీఎస్‌కు గుణపాఠం చెప్పాలని ముక్తకంఠంతో డిమాండ్ చేశాయి. ట్రోల్ ఆర్మీ విమర్శలు వెల్లువెత్తిన వెన్వెంటనే అధికారిక నేరారోపణ జరిగింది. సీఎస్‌డీఎస్ లాంటి సామాజిక శాస్త్ర పరిశోధనా సంస్థలు అన్నిటికీ ఆర్థిక సహాయమందించే భారతీయ సామాజిక శాస్త్ర పరిశోధనా మండలి (ఐసీఎస్ఎస్ఆర్) రంగంలోకి దిగింది. 'సీఎస్‌డీఎస్ తన పరిశోధనా కార్యక్రమాల సమాచారాన్ని తారుమారు చేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని, భారత ఎన్నికల సంఘం పవిత్రతకు కళంకం కలిగించే కథనాలను సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని, ఇవి నిబంధనలను పూర్తిగా ఉల్లంఘించడమేనని ఐసీఎస్ఎస్ఆర్ సామాజిక మాధ్యమాలలో ఆరోపించింది. విచారణ ప్రారంభం కాక మునుపే తీర్పు వచ్చేసింది! బుల్డోజర్ న్యాయంలో వలే లక్ష్యం ఎంపికయింది. శిక్ష ఖరారయింది. అందుకు కారణాన్ని కూడా నిర్ణయించారు. ముందుగానే తీసుకున్న నిర్ణయం అమలుకు రంగాన్ని సిద్ధం చేసేందుకు ఐసీఎస్ఎస్ఆర్ ఒక కమిటీని నియమించింది. ఐసీఎస్ఎస్ఆర్ ఆరోపణలకు కాకుండా సమస్త ఇతర విషయాలపై కమిటీ సీఎస్‌డీఎస్‌ను తప్పుపట్టి, దానిపై నేరారోపణ చేసినట్టు మీడియా వార్తలు వెల్లడించాయి. ప్రతిపాదిత శిక్ష, సమాచారాన్ని తారుమారు చేసినందుకు కాదు. సర్కారీ వ్యవస్థలో ఎవరినైనా చిక్కుల్లో పెట్టేందుకు ఉపయోగించుకునే విషయాలనే సీఎస్‌డీఎస్‌కు వ్యతిరేకంగా ఉపయోగించుకున్నారు: నియామకాల నిబంధనల ఉల్లంఘన, ఉద్యోగులకు జీతభత్యాల చెల్లింపు లేదా చెల్లించకపోవడం, సమావేశాలను సక్రమంగా నిర్వహించకపోవడం, నిర్వహించిన వివరాలను నమోదు చేయకపోవడం మొదలైనవి. ఐసీఎస్ఎస్ఆర్ నియమించిన కమిటీ నివేదిక ఇంకా విడుదల కాలేదు. అయినప్పటికీ సీఎస్‌డీఎస్‌కు నిధుల మంజూరును ఐసీఎస్ఎస్ఆర్ వెన్వెంటనే నిలిపివేసింది. ఏడాది కాలంగా అధ్యాపకులకు వేతనాలు చెల్లించేందుకు ఆ సంస్థ నానా ప్రయాసలు పడుతోంది. వారిలో అత్యధికులు ఎన్నికల వ్యవహారాలపై పరిశోధన చేస్తున్నవారు కాదు. ఐసీఎస్ఎస్ఆర్ విధించిన శిక్షకు తీవ్ర బాధితులు బోధనేతర సిబ్బంది. పరిశోధనలతో ఎటువంటి సంబంధం లేని ఉద్యోగులు వారు. అనుషంగిక నష్టాలను, ప్రతికూల పరిణామాలను ఎవరు పట్టించుకుంటారు? సీఎస్‌డీఎస్ ప్రశస్త మేధా చరిత్ర నిలిచిపోనున్నదా?

# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

-గర్భిణీలను ఏఎన్‌సీ పరీక్షలకు తీసుకురావడంలో తప్పనిసరి
-102 సేవలను వినియోగించాలి
-ఆశా కార్యకర్తలకు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ఆదేశం

హంసకలం వార్త

నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ శుక్రవారం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి, రోగులకు అందుతున్న వైద్య సేవలు, గర్భిణీలకు అందిస్తున్న ఆరోగ్య సేవలపై సమగ్రంగా పరిశీలించారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను సందర్శించిన కలెక్టర్ వైద్యులు, సిబ్బందితో మాట్లాడి రోగులకు అందుతున్న చికిత్స, పరీక్షలు, మందుల లభ్యత, మౌలిక సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు అందేలా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని వైద్య అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రి తనిఖీ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి ఏఎన్‌సీ (అంటెనాటల్ కేర్) పరీక్షల కోసం ఆసుపత్రికి వచ్చిన గర్భిణీ మహిళలను జిల్లా కలెక్టర్ పలకరించారు. వారి వద్దకు వెళ్లి ఆప్యాయంగా మాట్లాడిన ఆయన, ఏ గ్రామం నుంచి వచ్చారు, ఆసుపత్రికి ఎలా వచ్చారు, ప్రయాణంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురయ్యాయనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. దీనికి స్పందించిన గర్భిణీలు తాము బస్సులో ఆసుపత్రికి వచ్చినట్లు తెలిపారు. దీంతో అక్కడే ఉన్న ఆశా కార్యకర్తలను జిల్లా కలెక్టర్ ప్రశ్నించారు. ప్రభుత్వం గర్భిణీల కోసం ఉచితంగా



అందుబాటులో ఉంచిన 102 అంబులెన్స్ సేవలు ఉన్నప్పటికీ వాటిని ఎందుకు వినియోగించలేదని ఆరా తీశారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ఏఎన్‌సీ పరీక్షలు, ప్రసూతి సేవలు, ఇతర వైద్య అవసరాల కోసం గర్భిణీ మహిళలను ఆసుపత్రులకు తీసుకువచ్చే ప్రతి సందర్భంలో తప్పనిసరిగా 102 అంబులెన్స్ సేవలను వినియోగించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. గర్భిణీలకు సురక్షితమైన, సమయానుకూలమైన ఉచిత రవాణా కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా 102 సేవలను అందుబాటులో ఉంచిందని, వాటిని సమర్థవంతంగా వినియోగించడం ద్వారా గర్భిణీలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో వైద్య సేవలు పొందగలరని కలెక్టర్ తెలిపారు. ఈ విషయంలో ఆశా కార్యకర్తలు మరింత బాధ్యతతో వ్యవహరించి ప్రతి గర్భిణికి ప్రభుత్వ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఏఎన్‌సీ పరీక్షలు నిర్వహిస్తున్న విభాగాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రతిరోజూ ఎంతమంది గర్భిణీలకు ఏఎన్‌సీ పరీక్షలు నిర్వహిస్తున్నారు, నమోదు వివరాలు సక్రమంగా నిర్వహిస్తున్నారా, అవసరమైన పరీక్షలు అన్నీ



జరుగుతున్నాయా అనే అంశాలపై రికార్డులను పరిశీలించారు. గర్భిణీల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, హైరిస్క్ గర్భిణీలను ప్రత్యేకంగా గుర్తించి అవసరమైన వైద్య సేవలు అందించాలని వైద్య అధికారులకు సూచించారు. తదుపరి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, వైద్యుల అందుబాటు, సిబ్బంది స్పందన, ఆసుపత్రిలో పరిశుభ్రత తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరిగే విధంగా సేవలు అందించాలని వైద్యులు, సిబ్బందికి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట కల్వకుర్తి మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల, కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ మహమ్మద్, కల్వకుర్తి తహసిల్దార్ ఇబ్రహీం, డాక్టర్ శివరాం, కల్వకుర్తి డిప్యూటీ డీఎంహెచ్ఓతో పాటు వైద్యాధికారులు, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

# సూపర్ ఎల్నినో, వర్షభావం నేపథ్యంలో పంట మార్పిడి తప్పనిసరి

-ప్రత్యామ్నాయ పంటల సాగు ద్వారా నష్టాలను నివారించుకోవాలి : జిల్లా కలెక్టర్
-సరుగుడు, ఆయిల్ పామ్, కూరగాయల సాగుకు రైతుల ఆసక్తి చూపాలి
-డ్రిప్, మల్చింగ్ సబ్సిడీల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు

హంసకలం వార్త

సూపర్ ఎల్నినో ప్రభావంతో జిల్లాలో నెలకొన్న వర్షభావం సాగునీటి కొరత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు తప్పనిసరిగా పంట మార్పిడి (క్రాప్ డైవర్సిఫికేషన్) చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న పంట మార్పిడి కార్యక్రమంలో భాగంగా జిల్లా యంత్రాంగం గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రైతులకు అవగాహన కల్పిస్తోందన్నారు. సత్యప్రసాద్ మేడి పెల్లి మండలం పొరుమల్ల గ్రామంలో పర్యటించి రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు, ప్రత్యామ్నాయ పంటల సాగుపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ ఏడాది సూపర్ ఎల్‌నినో ప్రభావం ఉండే అవకాశాలు ఉన్నాయని, శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ (ఎస్ఆర్ఎస్పీ)లో ప్రస్తుతం 15 టీఎంసీల కంటే తక్కువ నీటి నిల్వలు మాత్రమే ఉన్నందున కెనాల్స్ ద్వారా సాగునీజిల్లా వ్యాప్తంగా సరుగుడు, ఆయిల్ పామ్, కూరగాయలు తదితర ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయనున్న రైతుల వివరాలు, అవసరమైన బడ్జెట్‌పై సమగ్ర నివేదిక రూపొందించి ప్రభుత్వానికి పంపనున్నట్లు వెల్లడించారు. జిల్లాలో వరి సాగు చేసే రైతుల్లో సుమారు 70 శాతం మంది ఇంకా నాట్లు వేయకుండా వర్షాల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. అయితే రానున్న రోజుల్లో ఆశించిన స్థాయిలో వర్షాలు కురిసే అవకాశం లేకపోవడంతో వరి సాగు చేసి మధ్యలో నష్టపోయే పరిస్థితి రాకుండా



రైతులు ముందస్తు నిర్ణయం తీసుకోవాలని సూచించారు. అధిక నీటి అవసరం లేని సరుగుడు, ఆయిల్ పామ్, కూరగాయలు మరియు ఇతర ప్రత్యామ్నాయ పంటల సాగు చేపట్టి ఆర్థికంగా లాభపడాలని జిల్లా రైతులకు మీడియా ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ పరిశీలనలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి, తహసీల్దార్, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతి భూముల సర్వే

-గ్రామీణ సమస్యలు త్వరితగతిన పరిష్కారం జిల్లా కలెక్టర్ రాజర్షిషా

హంసకలం వార్త

భూ సమస్యల పరిష్కారానికి, వ్యవసాయ రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలను చేపడుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శుక్రవారం బజార్‌హత్నూర్ మండలం గంగాపూర్ గ్రామంలో భూభారతి భూముల సర్వే పై నిర్వహించిన గ్రామసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం డెడ్రా, మాన్కపూర్ గ్రామాల్లో పర్యటించారు. ముందుగా గంగాపూర్ గ్రామంలోని హనుమాన్ ఆలయంలో కలెక్టర్ పూజలు నిర్వహించి, ఈ సందర్భంగా గ్రామసభలో కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో గతంలో 1934లో జరిగిన సర్వే తర్వాత, మళ్లీ ఇప్పుడు అత్యాధునిక సాంకేతికతతో కూడిన మెషీన్ల ద్వారా భూభారతి రీ-సర్వే ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. జిల్లాలోని మొత్తం 509 గ్రామాలకు గాను, ప్రస్తుతం మొదటి విడతగా 70 గ్రామాలలో ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గతంలో నక్ష, రికార్డులు లేని నాన్-కాడస్ట్రల్ గ్రామాలలో మూడు నాలుగు నెలల క్రితమే ఈ సర్వేను ప్రారంభించామని వెల్లడించారు. ఈ రీ-సర్వే ద్వారా గ్రామ సరిహద్దులను నిర్ణయించిన అనంతరం, అగ్రికల్చర్, నాన్-అగ్రికల్చర్ భూములను సర్వే చేసి డిజిటలైజ్ చేస్తామని, దీని ఆధారంగా ప్రతి ఒక్కరికీ ఆధార్ కార్డు తరహాలోనే భూములకు 'భూదార్ కార్డ్' అందజేస్తామని స్పష్టం చేశారు. దీనివల్ల భవిష్యత్తులో భూముల రిజిస్ట్రేషన్లు, కొనుగోళ్లు, అమ్మకాలు పారదర్శకంగా జరుగుతాయని, కుటుంబ సభ్యుల మధ్య గానీ, ఇతరుల మధ్య గానీ వచ్చే భూ పంచాయితీలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. మరోవైపు జిల్లాలో, ముఖ్యంగా బజార్‌హత్నూర్ మండలంలో వర్షపాతం చాలా తక్కువగా నమోదవుతోందని, సూపర్ ఎల్ నినో ప్రభావం వల్ల రైతులు తమ పంటలను కాపాడుకోవడానికి వ్యవసాయ అధికారుల సూచనలను తప్పక పాటించాలని కోరారు. భూమిలో తేమను నిలిపి ఉంచడానికి మల్చింగ్ పద్ధతిని ఉపయోగించాలని,



పంటతో పాటు పెరిగే కలుపు మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలని, 2% ఫోలియర్ స్ప్రే చేయాలని రైతులకు సూచిం చారు. ఒకవేళ వర్షాలు పూర్తిగా లేని పక్షంలో ప్రత్యామ్నాయంగా కందులు, పెసర్లు, మినుములు వంటి ఇతర తక్కువ నీటితో పండే పంటల వైపు వెళ్లాలని, సాగునీటి సదుపాయం లేని రైతులు పంట మార్పిడి చేసుకోవాలని ఉద్ఘాటించారు గ్రామా భివృద్ధిలో భాగంగా వి.బి.జి.రాంజీ స్కీమ్ కింద గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి అవసరమైన శాంక్షన్లు ఇచ్చి పనులను త్వరలోనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. భూ సర్వే సమయంలో రికార్డుల నమోదు కోసం అధికారులు నోటీసులు ఇచ్చినప్పుడు, రైతులు తమ క్లెయిమ్స్, అభ్యంతరాలను సమర్పించి ఈ ప్రక్రియను విజయ వంతం చేయడానికి అధికారులకు సహకరించాలని కోరారు. మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ సొద్ ఎల్నినో ప్రభావం వలన వర్షపాతం తక్కువ ఉన్నందున పంటల సాగు లో పాటించాల్సిన పద్ధతులను, యూరియా బుకింగ్ విధానంపై రైతులకు వివరించారు.

-డెడ్రా, మాన్కాపూర్ పర్యటన

మండల పరిధిలోని డెడ్రా, మంకపూర్ గ్రామాల్లో కలెక్టర్ పర్యటించి, స్థానిక సమస్యలపై సమీక్షించారు. అటవీ శాఖ అనుమతులు వచ్చినందున ఐటీడీఏ ద్వారా నిలిచిపోయిన రోడ్డు పనులను వెంటనే పునఃప్రారంభిస్తామని, 'వీబీజీ రాంజీ' పథకం కింద సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే, ఇందిరమ్మ ఇళ్ల విడుతలలో మంకపూర్ గ్రామంలోని గుడిసె నివాసితులకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. రైతుల సాగునీటి అవసరాల కోసం బోరు, బావి సౌకర్యం ఉన్న వారికి అటవీ శాఖ అనుమతులతో త్రీ-ఫేజ్ విద్యుత్ అందిస్తామన్నారు. రైతులు గ్రూప్‌గా ఏర్పడి రూ. 9,150 చెల్లిస్తే, కిలోమీటర్ పరిధి వరకు 20 స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్‌ను ఉచితంగా ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు తమ పిల్లలను ఆశ్రమ పాఠశాలల్లో చేర్పించి, గురుకుల ప్రవేశ పరీక్షలు రాసేలా ప్రోత్స హించాలని పిలుపునిచ్చారు. అనంతరం మాన్కాపూర్ గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల బోధన కొరకు స్మార్ట్ టివిని ఎడి ప్రభాకర్ కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. విద్యా పట్ల తన అంకితభావాన్ని చాటుకున్న ఎడి నీ కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ గ్రామసభ, పర్యటనలలో భూ సర్వే శాఖ ఏడి ప్రభాకర్, తహసీల్దార్ శ్యామ్ సుందర్, డెప్యూటీ రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్, సర్పంచ్ లు సుభాష్, విజయ, అనిల్, ఏవో సొద్, ఏఈఓ ప్రవీణ్, ఉపాధ్యాయుడు దేవ్ రావ్, స్థానిక రైతులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ నమోదు శాతం పెంచాలి

-బి.ఎల్.ఓలతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



హంసకలం వార్త

జగిత్యాల అర్బన్, రూరల్ మండలాల పరిధిలో ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం పురోగతి, నమోదు శాతాలపై జగిత్యాల ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొని బి.ఎల్.ఓలకు పలు సూచనలు చేశారు. న్నికల సంఘం నిర్దేశించిన గడువులోపు ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఓటర్లకు పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తిగా నింపించి, వాటిని త్వరితగతిన బి.ఎల్.ఓలకు అందజేసేలా విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన ప్రతి ఓటరు నమోదు ప్రక్రియలో భాగస్వామి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో మధుసూదన్, జగిత్యాల అర్బన్, రూరల్ మండల తహసీల్దార్ లు రామ్ మోహన్, హకీమ్, సూపర్వైజర్లు, బి.ఎల్.వో లు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కండ్ల పెల్లి మోడల్ స్కూల్‌ను సందర్శించిన అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్




హంసకలం వార్త

జగిత్యాల రూరల్ మండలం లోని కండ్ల పెల్లి మోడల్ స్కూల్‌ను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్ శుక్రవారం సందర్శించి పాఠశాల నిర్వహణ, మౌలిక సదుపాయాలు, విద్యా వాతావరణాన్ని పరిశీలించారు. పాఠశాలలోని తరగతి గదులు, తాగునీరు, పారిశుద్ధ్యం, వంటశాల, భోజనశాల తదితర సౌకర్యాలను పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులతో మమేకమై వారి విద్యాభ్యాసం, బోధన విధానాలపై ఆరా తీశారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని విద్యారంగంలో ప్రతిభ కనబరచాలని సూచించారు. ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకుని కష్టపడి చదివితే జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవచ్చని తెలిపారు. భవిష్యత్తు లక్ష్యాలను సాధించేందుకు నిరంతరం నేర్చుకునే తపనతో ముందుకు సాగాలని విద్యార్థులను ప్రోత్సహించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి, భోజన నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో ఆప్యాయంగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, చదువుపై అంకితభావంతో ముందుకు సాగి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో రమాదేవి, ఎంపివో రవిబాబు, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పుష్కరాల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

-భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలి
-పుష్కర ఘాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

హంసకలం వార్త



రానున్న పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సోన్ మండలంలోని పుష్కర ఘాట్లను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఘాట్ల వద్ద చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. పుష్కరాల నాటికి ఘాట్లను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి భక్తులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని సూచించారు. గత పుష్కరాల్లో నమోదైన భక్తుల రద్దీ వివరాలను తెలుసుకొని, ఈసారి అంచనా మేరకు అవసరమైన ఏర్పాట్లు చేయాలనన్నారు. చేపట్టే అన్ని పనులు నాణ్యతతో, మన్నికగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పుష్కర ఘాట్లకు చేరుకునే మార్గాల్లో స్పష్టమైన సూచికల బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు, తగిన పార్కింగ్ సౌకర్యాలు, రాకపోకలకు అనువైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. భక్తుల భద్రత, పరిశుభ్రత, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, లైటింగ్ తదితర మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. ఈ పరిశీలనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఈఈ అనిల్, తహసీల్దార్ సంతోష్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రియంబర్స్మెంట్ ఇచ్చేవరకు పోరాటం ఆగదు

**-ఇందూరు రణభేరిలో ఎంపీ అరవింద్**




హంసకలం వార్త

రాష్ట్రంలో కమీషన్ ల సర్కారు కొనసాగుతుందని, ప్రతి పనిలో పర్సంటేజీలు తీసుకుంటున్నారని నిజామాబాద్ ఎంపీ అరవింద్ ఆరోపించారు. ఫీజు రియంబర్స్మెంట్ విడుదలకై బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని ధర్నాచౌక్ లో ఇందూరు రణభేరి నిర్వహించారు.ఈ నిరసన కు నిజామాబాద్ ఎంపీ అరవింద్ , ఎమ్మెల్యే లు దన్ పాల్ సూర్యనారాయణ,పైడి రాకేష్ రెడ్డి, బీజేపీ శ్రేణులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.అమలు కానీ అమిలిచ్చీ అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల జీవితాలతో చెలగాటం అందుతుందని పేర్కొన్నారు.ఫీ రియంబర్స్మెంట్ అందక విద్యార్థులు విద్యకు దూరం అయ్యే ప్రమాదం ఈ ఉందన్నారు.పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడంలో ఫీజు రియంబర్స్మెంట్ పథకం ఎంతో కీలకమైందన్నారు. ఇలాంటి పథకానికి రేవంత్ రెడ్డి సర్కారు తూట్లు పొడుస్తూ రద్దు చేసే దిశగా కుట్రలు పన్నుతుందన్నారు. రాష్ట్రంలో సుమారు రూ.12 వేల కోట్లు బకాయిలు ఉన్నా..స్పందించకపోవడం సిగ్గు చేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ అవినీతి విధానాల వల్ల రాష్ట్రంలో 14 లక్షల మంది విద్యార్థుల భవితవ్యం గందరగోళంగా మారిందన్నారు. బడుగు బలహీన వర్గాలను శాశ్వతంగా అణచివేసే కుట్ర ఫీజు రియంబర్స్మెంట్ను నిర్వీర్యం చేసి నోటికాడి ముద్దను లాక్కోవడమేనన్నారు. రాష్ట్రంలో మూడు ట్రిలియన్ అభివృద్ధి పనుల పేర్లు చెప్పే రేవంత్ రెడ్డి విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ఎందుకు చెల్లించలేకపోతున్నారని ప్రశ్నించారు. విద్యార్థుల హక్కుల కోసం బిజెపి పోరాటం ఎన్నటికీ ఆగదని, మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చే ఫీజు రియంబర్స్మెంట్ లో కూడా 40 శాతం కమిషన్లను కోరడమంటే ఇంతకన్నా పనికిమాలిన ప్రభుత్వం మరొకటి లేదన్నారు. ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు, విద్యార్థులకు అనేక హామీలిచ్చి తుంగలో తొక్కారని ఆరోపించారు. గత సంవత్సరం నవంబర్లో ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు బందుకు పిలుపునిస్తే కేవలం కంటితుడుపుగా 200 కోట్లు విడుదల చేసిందన్నారు. ఒక్క ఇందూరు జిల్లాలోనే సుమారు 300 కోట్ల నుంచి 400 కోట్లు బకాయిలు ఉందని గుర్తు చేశారు. ఇందూరు జిల్లా నుంచి మొదలైన రణభేరి రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతుందని హెచ్చరించారు.

## కరీంనగర్ విద్యాశాఖకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలి

**-కార్పొరేట్కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దండి**

**-విద్యార్థుల నమోదు భారీగా పెంచండి**

**-కలెక్టర్ చిత్రా మిశ్రా**




హంసకలం వార్త

ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్ది, కరీంనగర్ జిల్లాకు విద్యారంగంలో రాష్ట్రస్థాయి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, మోడల్ స్కూల్స్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు (కేజీబీవీలు)లో విద్యార్థుల నమోదు గణనీయంగా పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. శుక్రవారం రాత్రి కలెక్టరేట్లో జిల్లా విద్యాశాఖపై ఎంఈఓలు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాళ్లు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు, కోఆర్డినేటర్లతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. విద్యాశాఖలో వినూత్న, విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్న నేపథ్యంలో కరీంనగర్ జిల్లా ఆదర్శంగా నిలిచేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు నాణ్యమైన విద్యాబోధన అందేలా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థికి మెరుగైన విద్యా వాతావరణం కల్పించడం అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యాశాఖ అధికారులు పాఠశాలలను నిత్యం తనిఖీ చేస్తూ బోధన, హాజరు, మౌలిక వసతులు, విద్యార్థుల నమోదు వంటి అంశాలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. పాఠ్యపుస్తకాల పంపిణీ యూనిఫాంలో పంపిన పై వివరాలు తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైనీ, కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి శ్రీనివాసు ఉమారాణి శ్రీనివాసు, విద్యాశాఖ అధికారులు, ఎంఈఓలు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాళ్లు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు, కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## రానున్న గోదావరి నది పుష్కరాలకు తగిన ఏర్పాట్లు చేయాలి

**-ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఆన్ లైన్ వేగంగా పూర్తి చేయాలి**

**-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

హంసకలం వార్త

రానున్న గోదావరి నది పుష్కరాలకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా,శుక్రవారం ఖానాపూర్ మండలంలో పర్యటించారు. గోదావరి నది పుష్కర ఘాట్లను పరిశీలించారు. పట్టణంలో జరుగుతున్న ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ డిజిటలైజేషన్ తీరును చూశారు.ముందుగా ఖానాపూర్ పట్టణంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారముల డిజిటలైజేషన్ సరళిని చూశారు.తప్పనిసరిగా గడువులోగా ఆన్ లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.మొత్తం ఓటర్ల సంఖ్య,ఇప్పటి వరకు తిరిగి తీసుకున్న ఫారములు, పూర్తిచేసిన ఆన్ లైన్ వివరాలు అధికారులను అడిగారు.బిఎల్ఓ యాప్ ను పరిశీలించారు. ప్రక్రియను మొత్తం పారదర్శకంగా చేయాలని అన్నారు. అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా తమ ఓటు హక్కు కోల్పోకుండా చూడాలని చెప్పారు.



బూత్ లెవెల్ అధికారులు తప్పనిసరిగా క్షేత్ర స్థాయిలో ఓటర్లకు ఫారములు నింపుటలో సహకారం అందించాలని చెప్పారు.అనంతరం గోదావరి నది పుష్కర ఘాట్లను పరిశీలించారు. గోదావరి నది పుష్కరాల నిర్వహణకు ఇప్పటినుంచే తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.భక్తులు పుష్కరఘాట్లకు చేరుకునే విధంగా తగిన రోడ్డు సౌకర్యం కల్పించాలని అన్నారు. పుష్కర ఘాట్లను భక్తులు పుణ్య స్నానాలు ఆచరించేందుకు వీలుగా సిద్ధం చేయాలని పేర్కొన్నారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, తహసిల్దార్ సుజాత, ఎంపీడీవో రాధా రాథోడ్, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ సోయబ్ హుస్సేన్, ఇతర అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ వేగవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

హంసకలం వార్త

జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా ప్రజలకు అందించిన ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపాలిటీలోని 4వ వార్డులో మందమర్రి మండల తహసిల్దార్ సతీష్ కుమార్, డి.సి.సి.ప్రతినిధి రఘునాథ్ రెడ్డి లతో కలిసి,మందమర్రి మున్సిపాలిటీలోని 19వ వార్డులో మండల తహసిల్దార్ తో కలిసి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజ్ ప్రక్రియను భారత ఎన్నికల సంఘం ఆగస్టు 3వ వరకు పొడిగించిందని, జిల్లాలో ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ త్వరగా పూర్తి చేసే విధంగా ప్రత్యేక చొరవ తీసుకోవాలని అధికారులకు సూచించారు.బూత్ స్థాయి అధికారులు ఓటర్లకు అందించిన ఎన్యుమరేషన్ ఫారాల సేకరణలో బూత్ స్థాయి ఏజెంట్లు అధికారులకు సహకరించాలని తెలిపారు. నింపిన ఫారాలలోని వివరాలను బూత్ స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు బి.ఎల్.ఓ.యాప్ లో స్పష్టంగా నమోదు చేయాలని, అర్హత గల ఓటర్లు స్వయంగా ఆన్ లైన్ లో వివరాలు నమోదు చేయడంపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చేపట్టాలని తెలిపారు.అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించారు. విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం,శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. వర్షాకాలం అయినందున అంటువ్యాధులు ప్రబల



కుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు వివరించాలని, భోజనానికి ముందు తప్పనిసరిగా చేతులు శుభ్రం చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు.కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను ఇంటర్మీడియట్ కు ఆధుని కరించడం జరిగిందని, విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపా రు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో అపరిశుభ్రతపై కలెక్టర్ అసంతృప్తి

**-పారిశుధ్య కాంట్రాక్టు ఏజెన్సీకి షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశం**

హంసకలం వార్త

బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం సందర్శించారు. ఆసుపత్రిలోని అవుట్ పేషంట్ బ్లాక్, కాన్పుల విభాగం, ఇమ్యూనైజేషన్ గది, పోస్ట్ ఆపరేటివ్ వార్డ్ తదితర విభాగాలను సందర్శించి అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణను, శిథిలావస్థకు చేరిన ఐసోలేషన్ వార్డు భవనాన్ని పరిశీలన జరిపారు. ఆసుపత్రి ఆవరణ, పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పారిశుధ్య కాంట్రాక్టు ఏజెన్సీకి షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు. పరిస్థితిలో మార్పు రాకపోతే కాంట్రాక్టు రద్దు చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్ పర్సన్ డాక్టర్ కవితా రెడ్డితో కలిసి బోధన్ ఆర్డీఓ విజయలక్ష్మి, జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్, ఇతర వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రి రికార్డులు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన బ్యాంకు స్టేట్ మెంట్లను నిశితంగా పరిశీలించారు. ఆసుపత్రిలో నెలకొని ఉన్న ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం నిధులు మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. బాన్సువాడ తో పాటు సరిహద్దు ప్రాంతాల నుండి గర్భిణీలు ఈ ఆసుపత్రిని సందర్శిస్తున్నారని, ప్రతి నెల సగటున 200 వరకు కాన్పులు జరుగుతున్నాయని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఆసుపత్రిలో బర్త్ వెయిటింగ్ రూం ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. మెడికో లీగల్ కేసులు కూడా ఎక్కువగానే వస్తున్నందున, భద్రతాపరమైన అంశాల రీత్యా బోధన్ ఆసుపత్రిలో పోలీస్ అవుట్ పోస్టు ఏర్పాటు చేయాల్సిందిగా జిల్లా పోలీసు శాఖకు ప్రతిపాదిస్తామని తెలిపారు. వైద్య రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరుపై నమ్మకాన్ని పెంపొందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ హితవు పలికారు. వైద్యులు, సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ రోగులకు నాణ్యమైన సేవలు అందించేలా అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్తలు



తీసుకోవాలని, అవసరమైన మందులను అందు బాటులో ఉండేలా చూసుకోవాలని ఆదేశిం చారు. అవసరమైన మౌలిక సదుపాయాలను, వైద్యులను, సిబ్బందిని సమకూరుస్తామని, అయినా కూడా వైద్య సేవలలో లోపాలు ఉంటే ఎంతమాత్రం ఉపేక్షించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. తాను క్రమం తప్పకుండా ఆకస్మిక తనిఖీలు జరుపుతానని, నిర్లక్ష్యానికి తావు కల్పిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని అన్నారు. స్థానిక ఆర్డీఓ నేతృత్వంలో ప్రతి పక్షం రోజులకు ఒకసారి సమీక్షా సమావేశం నిర్వహించి, ఆసుపత్రి నిర్వహణ తీరుతెన్నులపై తనకు నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. సమావేశంలో బోధన్ మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, తహసీల్దార్ విఠల్, స్థానిక వైద్యాధికారులు పాల్గొన్నారు.

## కార్గిల్ లేక్ సుందరీకరణ పనులు గడువులోగా పూర్తి చేయాలి

**-అమృత్ 2.0 కింద రూ. 1 కోటి 32 లక్షలతో పనులు**

**-కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

హంసకలం వార్త

అమృత్ 2.0 కింద సిరిసిల్ల పట్టణంలోని కార్గిల్ లేక్ బండ్ సుందరీకరణ పనులు గడువులోగా పూర్తి చేయాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదేశించారు.అమృత్ 2.0 స్కీం కింద రూ.కోటి 32 లక్షలతో సిరిసిల్ల పట్టణంలోని కార్గిల్ లేక్ చెరువు పునరుద్దరణ,సుందరీకరణ పనులకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్,జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్,ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు.లేక్ పరిసరాలను అధికారులతో కలిసి పరిశీలించారు.కార్గిల్ యుద్ధంలో వీర మరణం పొందిన జవాన్లకు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ కార్గిల్ లేక్ చెరువు పునరుద్దరణ, సుందరీకరణ పనులను కాంట్రాక్టర్ నిర్ణీత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు.లేక్ లోకి మురుగునీరు రాకుండా ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు.లేక్ సుందరీకరణతో సిరిసిల్ల పట్టణం తోపాటు జిల్లా ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందు బాటులోకి వస్తుందని వివరిం చారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం



కళ,మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప,సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు,పబ్లిక్ హెల్త్ ఈఈ సంపత్,డీఎస్పీ నాగేంద్రచారి, తహసీల్దార్ మహేష్,మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా,వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.సి.,ఎస్.టి. ల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి

**-రాష్ట్ర ఎస్.సి., ఎస్.టి.కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

హంసకలం వార్త




జిల్లాలో షెడ్యూల్డ్ కులములు,షెడ్యూల్డ్ తెగలకు చెందిన ప్రజల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని రాష్ట్ర ఎస్.సి.,ఎస్.టి. కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు,బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్,కమిషన్ సభ్యులు రేణిగుంట్ల ప్రవీణ్,కుస్రం నీలాదేవి, రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీనారాయణ,జిల్ల శంకర్,మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ లతో కలిసి ఎస్.సి.,ఎస్.టి. లకు సంక్షేమ పథకాల అమలు,అట్రాసిటీ కేసులు,భూ సమస్యలు,ఆశ్రమ పాఠశాలలు, ఆర్.ఓ.ఎఫ్.ఆర్.చట్టం, ఎస్.సి.,ఎస్.టి. గ్రామాలలో మౌలిక వసతుల కల్పనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ... షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్ తెగలవారికి రాజ్యాంగం కల్పించిన చట్టాలను పకడ్బందీగా అమలు చేస్తూ వారి సంక్షేమ,అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో 56 వేల 969 మంది షెడ్యూల్డ్ తెగలు,1 లక్ష 99 వేల 493 మంది షెడ్యూల్డ్ కులముల వారు ఉన్నారని,రాజ్యాంగం కల్పించిన హక్కుల ప్రకారం సంక్షేమ పథకాలు వర్తించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,నోట్ పుస్తకాలు,ఏకరూప దుస్తులు, దుప్పట్లు,బంకర్ బెడ్స్ సమకూర్చడం జరుగుతుందని, వసతి గృహాలు,గురుకులాలలో చదివే విద్యార్థులకు మెనూ ప్రకారం పోషక విలువలతో కూడిన భోజనం అందించడం జరుగుతుందని,సి.సి. కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు.2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్.సి.,ఎస్.టి.సబ్ ప్లాన్ క్రింద నిధుల కేటాయింపు జరుగుతుందని,మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో జాబ్ కార్డ్ కలిగిన ప్రతి ఎస్.సి., ఎస్.టి.లకు పని కల్పించడం జరుగుతుందని తెలిపారు.ఎస్.సి., ఎస్.టి.స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా 20 లక్షల రుణ సదుపాయం కల్పించడం జరుగుతుందని,అంగన్వాడి, గ్రామపంచాయతీ,మహిళా సమాఖ్య భవనాల నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు.మంచిర్యాల జిల్లాలో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు,పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించడం అభినందనీయమని,తద్వారా కేసులు తగ్గుముఖం పట్టడం సంతోషంగా ఉందని తెలిపారు.1 వేయి కంటే ఎక్కువగా కేసులు నమోదు అయిన జిల్లాలలో ప్రత్యేక న్యాయస్థానం ఏర్పాటుకు ప్రతిపాదించడం జరిగిందని, మంచిర్యాల జిల్లాలో ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఆర్.ఓ.ఎఫ్ .ఆర్.చట్టం ప్రకారం గ్రామాలలో సభలు నిర్వహించి అర్హులైన గిరిజనులు, గిరిజనేతరులకు నిబంధనలకు లోబడి పట్టాలు జారీ చేసే విధంగా రెవెన్యూ, అటవీ,పోలీస్ శాఖల అధికారులు సమన్వయంతో సర్వే చేయాలని తెలిపారు. భూ సమస్యల పరిష్కారంలో రెవెన్యూ,పోలీస్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని,ప్రభుత్వ ఉద్యోగుల పదోన్నతిలో రోస్టర్ పద్ధతిని సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు.జిల్లాలో బెల్ట్ షాపులపై ఆబ్కారీ మద్య నిషేధ శాఖ ఆధ్వర్యంలో కఠిన చర్యలు చేపట్టాలని తెలిపారు.మున్సిపాలిటీలలో ఎస్.సి.,ఎస్.టి. పౌరుగు సేవల ఉద్యోగులు,సిబ్బందికి సకాలంలో వేతనాలు చెల్లించాలని,పి.ఎఫ్. అమలు,భీమా సౌకర్యాన్ని కల్పించాలని తెలిపారు.షెడ్యూల్డ్ కులములు,తెగల ప్రజలు నివసిస్తున్న గ్రామాలకు రహదారి సౌకర్యం, త్రాగునీటిని అందించాలని,అట్రాసిటీ కేసులను త్వరగా విచారించి నిందితులకు శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని, అట్రాసిటీ బాధితులకు త్వరగా పరిహారం అందించాలని తెలిపారు.జిల్లాలో అవుట్ సోర్సింగ్ ఏజెన్సీలలో షెడ్యూల్డ్ కులములు,షెడ్యూల్డ్ తెగలను ప్రోత్సహించాలని, ఉపాధి కల్పనలో ప్రాధాన్యత కల్పించాలని తెలిపారు.జిల్లాలోని బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో ఎస్.సి.,ఎస్.టి.విద్యార్థుల ప్రవేశాల దృష్ట్యా పాఠశాలలకు చెల్లించవలసిన బకాయిలు, కులాంతర వివాహాల ప్రోత్సాహకాలు,విదేశీ విద్య ఉపకార వేతనాలు,ఇతర రంగాలకు సంబంధించిన అవసరాలకు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేసి అందించాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... షెడ్యూల్డ్ తెగలు,కులముల వారి అభివృద్ధి,సంక్షేమానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించడం జరుగుతుందని,అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్.సి.,ఎస్.టి. విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దమ్మ నారాయణ,చిలుక రాజనర్సు,దుర్గ మల్లయ్య,పెద్ది రాజన్న,పౌర సరఫరాల కమిటీ సభ్యులు జిల్లపల్లి వెంకటేష్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్తి డిజిటలైజేషన్ దిశగా జిపిఎఫ్, పింఛన్ సేవలు.

- **ఆలస్యాన్ని నివారించేందుకు రాష్ట్రవ్యాప్తంగా "అదాలత్" లు**
- **పింఛన్, జిపిఎఫ్, ఆడిట్ సమస్యల పరిష్కారానికి సరైన వేదిక**
- **ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ చందా పండిత్**

హంసకలం వార్త

ప్రభుత్వ ఉద్యోగుల జనరల్ ప్రావిడెంట్ ఫండ్, పింఛన్ సేవల్లో నాణ్యత, వేగవంతం పెంచేందుకు ఈ సేవలను పూర్తిగా డిజిటలైజేషన్ చేసే దిశగా ముందుకు వెళ్తున్నామని తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ చందా పండిత్ తెలిపారు.పింఛన్, జనరల్ ప్రవిడెంట్ ఫండ్ సేవల అదాలత్, అకౌంట్స్,ఆడిట్, పెన్షన్, జిపిఎఫ్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి వర్క్ షాప్ కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో శుక్రవారం నిర్వహించారు.తెలంగాణ ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్, కలెక్టరేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అదాలత్ కు విశేష స్పందన లభించింది. పింఛను, జనరల్ ప్రావిడెంట్ ఫండ్ సొమ్ము జమ కావడంలో పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఉద్యోగులు ఈ అదాలత్ లో తమ దరఖాస్తులను సమర్పించారు. కొన్ని సమస్యలను అక్కడే పరిష్కరించిన అధికారులు, మరిన్ని దరఖాస్తుల పరిష్కారానికి రిటైర్డ్ ఉద్యోగులకు, డిడిఓ లకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ చందా పండిత్ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లోని డి డి వో లు ఆడిట్ నియమ నిబంధనలపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. జిపిఎఫ్ పింఛన్ ప్రతిపాదనలు పంపినప్పుడు సమగ్రంగా పరిశీలించి, నియమ నిబంధనల ప్రకారం అన్ని పత్రాలు జత చేసి పంపాలని సూచించారు. రిటైర్డ్ ఉద్యోగులకు కూడా ఈ అంశాలపై అవగాహన కల్పించి ప్రతిపాదన తయారీలో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూసుకోవాలని అన్నారు. తద్వారా ఉద్యోగులు ఉద్యోగ విరమణ చేసిన వెంటనే ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారి వారి ఆర్థిక ప్రయోజనాలను సకాలంలో పొందుతారని తెలిపారు. రిటైర్మెంట్ తేదీ ముందుగానే తెలుస్తుంది కాబట్టి మూడు నెలల ముందే ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని సూచించారు. ఉద్యోగి, అధికారి, ఉన్నతాధికారి, ట్రెజరీ అధికారులు సమన్వయంతో ఈ ప్రతిపాదనలు పంపిస్తే విరమణ పొందిన వారికి ఎలాంటి ఇబ్బందులూ తలెత్తవని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పేరుకుపోయిన జిపిఎఫ్ పింఛను సమస్యల పరిష్కారం కోసం అన్ని జిల్లాల్లో అదాలత్ వర్క్ షాప్ నిర్వహిస్తున్నామని వెల్లడించారు. అలాగే శాఖల వారీగా కూడా పెండింగ్లో ఉన్న సమస్యలు పరిష్కరిస్తున్నామని, పోలీస్, అటవీ తదితర శాఖలో ఇప్పటికే ఈ ప్రక్రియ పూర్తయిందని అన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఆడిట్ అభ్యంతరాలు పింఛన్ జిపిఎఫ్ సమస్యలు ఈ అదాలత్ లో పరిష్కరిస్తున్నామని అన్నారు. ఇప్పటికే డిజిటలైజేషన్ సేవలు ప్రారంభించామని, ఆర్థిక వ్యవసాయ తదితర శాఖలు మోడల్ గా ఈ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. భవిష్యత్తులో పూర్తి డిజిటలైజేషన్ దిశగా



ముందుకు వెళ్తున్నామన్నారు.అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పింఛను, జిపిఎఫ్ సమస్యలు పరిష్కారం కాక, అసలు సమస్య ఎక్కడ ఉందో తెలియక అనేకమంది రిటైర్డ్ ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ వేదిక వారి ఇబ్బందులను తొలగిస్తుందని తెలిపారు. ఆడిట్ అభ్యంతరాలు, అకౌంట్స్ సందేహాలు ఈ కార్యక్రమం ద్వారా డీడివోలు నివృత్తి చేసుకునే అవకాశం వచ్చిందని అన్నారు. ఉద్యోగ విరమణ తర్వాత ప్రశాంతమైన జీవనం గడిపేందుకు పింఛన్ జిపిఎఫ్ ఎంతగానో ఉపయోగపడతాయని, అందువల్ల డి డి వో లు అప్రమత్తంగా ఉండి సరైన విధంగా ప్రతిపాదనలు పంపాలని అన్నారు. విరమణ పొందిన వెంటనే వారికి సొమ్ము వచ్చేలా చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ నరేష్ కుమార్, డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ అభయ్ అనిల్ సోనార్కర్, జిల్లా ట్రెజరీ అధికారి నాగరాజు, కలెక్టరేట్ ఏవో సుధాకర్, వివిధ శాఖల డి డి వో లు, ట్రెజరీ డిప్యూటీ డైరెక్టర్లు, సబ్ ట్రెజరీ అధికారులు పాల్గొన్నారు.

# వేగవంతంగా ఫోర్లైన్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి

**-ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి**
**-కరీంనగర్ కలెక్టర్ చిత్రా మిశ్రా**

హంసకలం వార్త

కొత్తపల్లి నుంచి హుస్నాబాద్ వరకు ఫోర్లైన్ రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేయడంతో పాటు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు.శుక్రవారం తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి, చిగురుమామిడి మండల కేంద్రం, ముల్కనూరు గ్రామాల్లో కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి ఫోర్లైన్ రహదారికి సంబంధించిన భూసర్వే, అలైన్మెంట్ పనులను పరిశీలించారు. ఫేజ్-1 కింద కొత్తపల్లి నుంచి సుందరగిరి వరకు చేపట్టనున్న రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. రోడ్డు నిర్మాణంలో భాగంగా ఎక్కడైనా నివాస గృహాలకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందా, ప్రత్యామ్నాయంగా బైపాస్ మార్గాల ఏర్పాటు సాధ్యమా అనే అంశాలపై సమగ్రంగా అధ్యయనం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైతే గ్రామసభలు నిర్వహించి స్థానిక ప్రజల అభిప్రాయాలు సేకరించి, అందుకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రహదారి పనులు చేపట్టాలని, భూసర్వే పనులను త్వరితగతిన పూర్తి చేసి నిర్మాణ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు ఆదేశించారు. అభివృద్ధి పనులు చేపడుతూనే ప్రజల ఇళ్లకు, జీవన విధానానికి ఎలాంటి ఇబ్బందులు



కలగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ షర్మిల, తిమ్మాపూర్, చిగురుమామిడి తహసీల్దార్లు శ్రీనివాస్ రెడ్డి, కనకయ్య, ఆర్ అండ్ బి డీఈ కిరణ్, ఏఈ సురేష్తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పోషకాహారం క్రమం తప్పకుండా ఇవ్వాలి

**-అంగన్వాడీ కేంద్రాల సేవలు సద్వినియోగం చేసుకోవాలి**
**-జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్**



హంసకలం వార్త

అంగన్వాడీ కేంద్రాల పరిధిలోని పిల్లలు,గర్భిణులు,బాలింతలకు పోషకాహారం క్రమం తప్పకుండా ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడులోని అంగన్వాడి కేంద్రంలో జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ శుక్రవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలోని కోడిగుడ్లు,బాలామృతం,పిల్లల కోసం సిద్ధం చేసిన ఆహార పదార్థాలను పరిశీలించారు.రోజూ ఎందరు పిల్లలు వస్తున్నారు? వారికి ఆట పాటల ద్వారా బోధన పై ఆరా తీశారు.జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల సేవలను గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కోడిగుడ్లు, పోషకాహారం తీసుకోవాలని తెలిపారు.పిల్లలు ప్రతి రోజూ కేంద్రానికి వచ్చేలా చూడాలని,వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.ఆటపాటల ద్వారా పిల్లలకు సులభంగా బోధన చేయాలని పేర్కొన్నారు.

## అవినీతికి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్, బిఆర్ఎస్..

**-రాష్ట్ర యువ మోర్చ ఉపాధ్యక్షులు నరేడ్ల ప్రవీణ్ రెడ్డి.**



హంసకలం వార్త

బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో ఓ ఫంక్షన్ హాల్ లో జమ్మికుంట పట్టణ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర యువ మోర్చ ఉపాధ్యక్షులు నరేడ్ల ప్రవీణ్ రెడ్డి హాజరై మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల పాలనలోనే ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటుందని, మహిళలకు, రైతులకు, నిరుద్యోగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని మండి పడ్డారు.బిఆర్ఎస్ పార్టీ అవినీతి పాలన నే కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తూ ప్రజలను మోసం చేస్తుందని ఎద్దేవా చేశారు.రానున్న రోజుల్లో బిజెపి జెండా తెలంగాణ రాష్ట్రంలో ఎగురవేస్తామని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో శీలం శ్రీనివాస్, జీడి మల్లేష్, కైలాసకొటి గణేష్, రాజేష్ ఠాకుర్,అడువాల కుమార్, నిరుపారాణి, కేస స్వరూప, బచ్చు శివ, అప్పం మధు, రవి, గంగాభవాని, ఆకుల తిరుపతి, రాకేష్ ఠాకూర్, వొల్లాల సతీష్, కొండ్లె నగేష్, పోచయ్య, తుర్పాటి శంకర్, శ్రీవర్తి ప్రవీణ్, నసీరుద్దీన్, పుల్లూరి ప్రశాంత్, లోకిని రాజేష్, అప్పాల రవిందర్, కొండపర్తి ప్రవీణ్, ఉడుగుల మహేందర్, యాంసాని సమ్మయ్య, బొనగిరి ప్రణీత్, పనికారి రమేష్, సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## సకాలంలో వర్షాలు కురవాలి అని గ్రామదేవతలకు జలాభిషేకం.

హంసకలం వార్త



సైదాపూర్ మండలం ఆకునూరు గ్రామంలో సర్పంచ్ గుర్రాల స్వతంత్ర ఆధ్వర్యంలో శుక్రవారం రోజున గ్రామ ప్రజలు మహిళలు సకాలంలో వర్షాలు కురవాలని గ్రామ దేవతలకు జలాభిషేకం నిర్వహించి, కప్పతల్లి ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రోకలి బండకు కప్పను వస్త్రముతో కట్టి వాడ వాడకు గడప గడపకు వెళ్లి, కప్పతల్లి పూజలు నిర్వహించి , కప్పతల్లి కడవడే నీళ్లు అంటూ కప్పతల్లి పాటలు పాడారు. గ్రామంలోని ప్రజలు చిన్నారులు పెద్దలు భక్తి శ్రద్ధలతో కప్పతల్లి రోకలి కట్టుకున్న వారిపై బిందెలతో నీళ్లు పోసి వాన దేవుడిని వర్షం కురవాలి అని ప్రార్థించారు .గ్రామ సర్పంచ్ గుర్రాల స్వతంత్ర మాట్లాడుతూ వర్షాకాలం మొదలై నీటికి రెండు నెలలు కావస్తున్నా కూడా సకాలంలో వర్షాలు లేక రైతులు గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వరుణ దేవుడు కరుణించి సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిపించాలని నాటు వేసిన పొలాలకు కూడా పత్తి మొక్కజొన్న మొదలైన పంటలకు నీరు లేక రైతన్నలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కప్పతల్లి గడపగడపకు ఊరేగింపు చేసి అనంతరం ఆకునూరు గ్రామంలోని రామలింగేశ్వర శివాలయంలో శివలింగానికి జలాభిషేకం, ఎల్లమ్మ తల్లికి జలాభిషేకం, పోచమ్మ తల్లికి జలాభిషేకం, ఆంజనేయ స్వామికి జలాభిషేకం ,నాగులమ్మకు జలాభిషేకం, గ్రామంలోని గ్రామదేవతలకు జలాభిషేకం చేసి సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు రైతులు గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని దేవుళ్లను ప్రార్థించినట్టు గ్రామ సర్పంచ్ గుర్రాల స్వతంత్ర తెలిపారు . గ్రామంలోని మత్తడిబండ పై గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వరుద పాయసాన్ని గ్రామ ప్రజలు ప్రసాదాన్ని తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుర్రాల స్వతంత్ర తోపాటు పాలకవర్గ సభ్యులు, ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బిజినెస్

## ఫిఫా వరల్డ్ కప్ ఫైనల్ సందర్భంగా తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం..

ఫిఫా ప్రపంచ కప్ 2026 తుది అంకానికి చేరుకున్న నేపథ్యంలో, హైదరాబాద్‌లోని ఫుట్‌బాల్ అభిమానులకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు అందించింది. ప్రపంచ కప్ ఫైనల్ పోరుతో పాటు మూడో స్థానం కోసం జరిగే మ్యాచ్‌ల దృష్ట్యా, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బార్లు, క్లబ్బులు, మైక్రో బ్రూవరీలను నిర్ణీత సమయం కంటే అదనంగా తెరిచి ఉంచేందుకు అనుమతినిచ్చింది. రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ శుక్రవారం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, జూలై 18 రాత్రి మూడో స్థానం కోసం జరిగే మ్యాచ్ సందర్భంగా తెల్లవారుజామున 4:30 గంటల వరకు మద్యం సరఫరాకు వెసులుబాటు కల్పించారు. అలాగే, జూలై 19న అర్జెంటీనా, స్పెయిన్ జట్ల మధ్య రాత్రి జరగనున్న ఫైనల్ మ్యాచ్ కోసం తెల్లవారుజామున 3 గంటల వరకు బార్లను తెరిచి ఉంచేందుకు అనుమతించారు. ఫిఫా ప్రపంచకప్ మ్యాచ్‌లు భారత కాలమానం ప్రకారం అర్ధరాత్రి లేదా ఆ తర్వాత ప్రారంభమవుతుండటంతో అభిమానులు తమ ఇళ్లకే పరిమితం కావాల్సి వస్తోంది. పబ్లిక్ ప్లేసుల్లో ఇతరులతో కలిసి బిగ్ స్క్రీన్లపై వీక్షించే అవకాశం లేకుండా పోయింది. ఈ క్రమంలో బార్ల పనివేళలను పొడిగించాలని తెలంగాణ బార్ అండ్ రెస్టారెంట్స్ ఓనర్స్ అసోసియేషన్ జూలై 14న ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. దీనిపై సానుకూలంగా స్పందించిన రెవెన్యూ శాఖ తాజాగా అనుమతులు మంజూరు చేయగా, ఎక్సైజ్ కమిషనర్ సి. హరికిరణ్ సంబంధిత అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ నిర్ణయంతో ఫుట్‌బాల్ ప్రేమికులు స్నేహితులతో కలిసి బిగ్ స్క్రీన్‌లపై మ్యాచ్‌లను తిలకిస్తూ ఆనందించే అవకాశం లభించింది. అయితే, పొడిగించిన పనివేళల్లో ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, భద్రతా ప్రమాణాల విషయంలో ఎటువంటి రాజీ పడకూడదని అధికారులు స్పష్టం చేశారు.


## మార్కెట్‌లో భారీ జోష్.. సెన్సెక్స్ 964 పాయింట్ల జంప్!


**24,334 వద్ద ముగిసిన నిఫ్టీ**
**బ్యాంకింగ్, ఐటీ షేర్లలో కొనుగోళ్లు**
**ఫార్మా, హెల్త్‌కేర్ షేర్లలో ఒత్తిడి**
**దేశీయ మార్కెట్ సెంటిమెంట్ నిలకడగా ఉందన్న నిపుణులు**



ప్రైవేట్ బ్యాంకింగ్, ఐటీ, ఆటో షేర్లలో భారీ కొనుగోళ్లు నమోదవడంతో దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాలతో ముగిశాయి. ఉదయం నుంచి కొనుగోళ్ల జోరు కొనసాగడంతో సూచీలు రోజంతా గ్రీన్‌లోనే ట్రేడ్ అయ్యాయి. చివరకు సెన్సెక్స్ 964.58 పాయింట్లు ఎగబాకి 78,151.45 వద్ద ముగిసింది. నిఫ్టీ 261.55 పాయింట్లు పెరిగి 24,334.30 వద్ద స్థిరపడింది. మార్కెట్‌లో ప్రైవేట్ బ్యాంకింగ్ షేర్లు రాణించాయి. నిఫ్టీ ప్రైవేట్ బ్యాంక్ సూచీ 2.12 శాతం లాభపడింది. ఐటీ సూచీ 1.75 శాతం ఎగబాకింది. రియాల్టీ సూచీ 1.34 శాతం, ఆటో సూచీ 1.24 శాతం చొప్పున పెరిగాయి. ఫార్మా, హెల్త్‌కేర్ రంగాల షేర్లు మాత్రం ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. నిఫ్టీ-50 సూచీలో టెక్ మహీంద్రా, కోటక్ మహీంద్రా బ్యాంక్, జియో ఫైనాన్షియల్ సర్వీసెస్, టీసీఎస్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు అత్యధికంగా లాభపడ్డ వాటిలో ఉన్నాయి. హిండాల్కో, డాక్టర్ రెడ్డీస్, విప్రో, సన్ ఫార్మా, అపోలో హాస్పిటల్స్ షేర్లు నష్టపోయాయి. ఏఐ కంపెనీల అధిక విలువలు, పశ్చిమాసియా భౌగోళిక ఉద్రిక్తతలు, ప్రపంచ మార్కెట్లలో ఒడుదొడుకులు కొనసాగుతున్నా.. దేశీయ మార్కెట్ సెంటిమెంట్ నిలకడగా ఉందని నిపుణులు తెలిపారు. తొలి త్రైమాసిక ఫలితాలపై నెలకొన్న అంచనాలు, కంపెనీల వ్యాపార అప్‌డేట్లు కూడా కొనుగోళ్లకు ఊతమిచ్చాయని విశ్లేషించారు. సాంకేతికంగా చూస్తే నిఫ్టీకి 24,400 స్థాయి కీలక నిరోధంగా ఉందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఈ స్థాయిని దాటితే సూచీ 24,500 నుంచి 24,600 స్థాయుల దిశగా కదిలే అవకాశం ఉందని అంచనా వేశారు. మరోవైపు 24,200 తక్షణ మద్దతుగా మారిందని, ఆ తర్వాత 24,000 స్థాయి కీలక సపోర్ట్‌గా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.

## వరల్డ్ కప్ ఫైనల్‌కు రెఫరీగా విన్సిచ్.. అర్జెంటీనాకు పాత భయాలు.. మెస్సీ అభిమానుల్లో టెన్షన్!





2026 ఫిఫా ప్రపంచకప్ ఫైనల్ సమరానికి రంగం సిద్ధమైంది. న్యూయార్క్ వేదికగా ఆదివారం అర్జెంటీనా, స్పెయిన్ జట్ల మధ్య జరిగే ఈ టైటిల్ పోరుకు స్లోవేనియాకు చెందిన ప్రముఖ రెఫరీ స్లావ్కో విన్సిచ్‌ను ఫిఫా నియమించింది. ఈ వార్త ఫుట్‌బాల్ ప్రపంచంలో సంతోషం నింపినప్పటికీ, అర్జెంటీనా అభిమానుల్లో మాత్రం తీవ్ర ఆందోళన రేకెత్తిస్తోంది. దీనికి కారణం విన్సిచ్ రెఫరీయింగ్‌లో అర్జెంటీనాకు ఉన్న ఒక చేదు గతం. ఈ ప్రతిష్ఠాత్మక మ్యాచ్‌కు తనను ఎంపిక చేసినట్లు తెలియగానే, రెఫరీ కిట్ అందుకుంటూ విన్సిచ్ భావోద్వేగానికి గురై కన్నీళ్లు పెట్టుకున్నాడు. ఈ మ్యాచ్‌లో అతనికి సహాయకులుగా తోమాజ్ క్లాంక్నిక్, ఆంద్రాజ్ కోవాసిచ్ వ్యవహరించనున్నారు.

> 2026 ప్రపంచకప్ ఫైనల్‌కు రెఫరీగా స్లోవేనియాకు చెందిన స్లావ్కో విన్సిచ్
> 2022లో విన్సిచ్ రెఫరీయింగ్‌లోనే సౌదీ చేతిలో అర్జెంటీనా ఓటమి
> తాజా నియామకంతో అర్జెంటీనా అభిమానుల్లో నెలకొన్న ఆందోళన
> స్పెయిన్ ఆడిన కీలక మ్యాచ్‌లలో విన్సిచ్ రెఫరీగా వ్యవహరించి సానుకూల ఫలితాలు
> ఫైనల్‌లో విన్సిచ్ ప్రతి నిర్ణయంపై తీవ్ర ఒత్తిడి ఉండే అవకాశం

**అర్జెంటీనాకు ఎందుకు ఆందోళన?**

స్లావ్కో విన్సిచ్ పేరు వినగానే అర్జెంటీనా అభిమానులకు 2022 ఖతార్ ప్రపంచకప్‌లో జరిగిన ఒక ఘోర పరాభవం గుర్తుకొస్తుంది. ఆ టోర్నమెంట్‌లో అర్జెంటీనా ఆడిన తొలి మ్యాచ్ సౌదీ అరేబియాతో జరిగింది. నవంబర్ 22న లుసైల్ స్టేడియంలో జరిగిన ఆ మ్యాచ్‌కు విన్సిచ్ రెఫరీగా ఉన్నాడు. ఆట ప్రారంభమైన 8వ నిమిషంలోనే అర్జెంటీనాకు పెనాల్టీ ఇవ్వగా, మెస్సీ గోల్ చేశాడు. ఆ తర్వాత మ్యాచ్ మొత్తం మీద సౌదీ ఆటగాళ్లకు ఆరు ఎల్లో కార్డులు కూడా చూపించాడు. కానీ, చివరికి ఫలితం తారుమారైంది. సెకండాఫ్‌లో సౌదీ అరేబియా సంచలన ప్రదర్శన చేసి 2-1 తేడాతో అర్జెంటీనాను ఓడించి ప్రపంచాన్ని నివ్వెరపరిచింది. ప్రపంచకప్ చరిత్రలోనే అది ఒక పెద్ద షాక్. మెస్సీ జట్టు విన్సిచ్ రెఫరీయింగ్ లో ఓడిపోయిన ఏకైక మ్యాచ్ కూడా ఇదే కావడం గమనార్హం. ఈ పాత జ్ఞాపకాలే ఇప్పుడు అర్జెంటీనా అభిమానులను కలవరపెడుతున్నాయి.

**స్పెయిన్‌కు మాత్రం సానుకూల చరిత్ర**

అర్జెంటీనాకు విన్సిచ్‌తో చేదు అనుభవం ఉంటే, స్పెయిన్‌కు మాత్రం అతనితో సానుకూల రికార్డు ఉంది. యూరోపియన్ టోర్నీలలో స్పెయిన్ ఆడిన అనేక కీలక మ్యాచ్‌లకు విన్సిచ్ రెఫరీగా వ్యవహరించాడు. 2017లో కొలంబియాతో స్నేహపూర్వక మ్యాచ్, యూరో 2020లో స్వీడన్‌తో గ్రూప్ మ్యాచ్, 2023లో ఇటలీతో నేషన్స్ లీగ్ సెమీ-ఫైనల్ మ్యాచ్‌లకు అతడు బాధ్యతలు నిర్వర్తించాడు. ముఖ్యంగా యువ సంచలనం లామిన్ యమాల్ జట్టులోకి వచ్చాక, యూరో 2024లో ఇటలీ, ఫ్రాన్స్‌లపై స్పెయిన్ గెలిచిన కీలక మ్యాచ్‌లకు విన్సిచ్ రెఫరీగా ఉన్నాడు. ఈ రికార్డు స్పెయిన్ జట్టుకు కొంత ఊరటనిచ్చే అంశం.

**ఈ వరల్డ్‌కప్‌లోనూ వివాదం**

ప్రస్తుత ప్రపంచకప్‌లో కూడా విన్సిచ్ తన కఠిన నిర్ణయాలతో వార్తల్లో నిలిచాడు. మెక్సికో-ఈక్వెడార్ మధ్య జరిగిన మ్యాచ్‌లో ఈక్వెడార్ ఆటగాడు పీరో హిన్కాపీకి రెడ్ కార్డ్ చూపించాడు. ప్రత్యర్థి ఆటగాడితో మాట్లాడేటప్పుడు నోటికి చేయి అడ్డుపెట్టుకోవడం ఫిఫా నియమావళిని ఉల్లంఘించడమేనని భావించి ఈ నిర్ణయం తీసుకున్నాడు. దీన్ని బట్టి చూస్తే, అతడు నిబంధనల విషయంలో ఎంత కఠినంగా ఉంటాడో అర్థమవుతుంది. అర్జెంటీనా మ్యాచ్‌లలో రెఫరీ నిర్ణయాలు తరచూ వివాదాస్పదం అవుతున్న నేపథ్యంలో, ఈ ఫైనల్‌లో స్లావ్కో విన్సిచ్ ప్రతి నిర్ణయంపై ప్రపంచం దృష్టి నిలుస్తుంది. అతనిపై తీవ్ర ఒత్తిడి ఉండటం ఖాయం.

# క్రీడలు

## భారత్‌కు రోహిత్-కోహ్లీ.. ఇంగ్లాండ్‌కు జో రూట్: కుంబ్లే

**రూట్‌ను విరాట్, రోహిత్‌తో పోల్చిన కుంబ్లే**
**ఈ ముగ్గురూ ఒత్తిడిలో ఇన్నింగ్స్ నిర్మిస్తారని ప్రశంస**
**రూట్ వన్డే శైలిపై ప్రత్యేక వ్యాఖ్యలు**
**ముగ్గురూ బంతిని చూసి స్పందిస్తారని వివరణ**



తక్కువ రిస్క్‌తో ఎక్కువ పరుగులు ఇచ్చే షాట్లని ఎంచుకుంటారని ప్రశంస

టీమిండియాకు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఎంత కీలక ఆటగాళ్లో ఇంగ్లండ్‌కు జో రూట్ అంతే కీలకమని మాజీ స్పిన్నర్ అనిల్ కుంబ్లే అన్నాడు. ఒత్తిడిలో ఇన్నింగ్స్‌ను నిలబెట్టే సామర్థ్యం ఈ ముగ్గురిలోనూ ఒకేలా ఉంటుందని చెప్పాడు. కార్డిఫ్‌లో జరిగిన రెండో వన్డేలో రూట్ ఆడిన 99 పరుగుల ఇన్నింగ్స్‌పై స్పందిస్తూ కుంబ్లే ఈ వ్యాఖ్యలు చేశాడు. 234 పరుగుల లక్ష్య ఛేదనలో రూట్ 133 బంతుల్లో 99 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఇన్నింగ్స్‌ను చివరి వరకు నడిపించి ఇంగ్లండ్‌కు నాలుగు వికెట్ల విజయాన్ని అందించాడు. అయితే గస్ అట్కిన్సన్ బౌండరీ కొట్టడంతో రూట్ ఒక్క పరుగు తేడాతో సెంచరీ మిస్ చేసుకున్నాడు. రూట్ ఇప్పటికీ సంప్రదాయ వన్డే శైలిలోనే బ్యాటింగ్ చేస్తాడని కుంబ్లే పేర్కొన్నాడు. మిగతా ఇంగ్లండ్ బ్యాటర్లు ఆరంభం నుంచే దూకుడుగా ఆడగా, రూట్ మాత్రం ఓపికగా ఇన్నింగ్స్‌ను నిర్మించాడని చెప్పాడు. స్ట్రైక్‌ను మారుస్తూ, గ్యాప్‌లలోకి బంతిని పంపిస్తూ ఒత్తిడిని తగ్గించడంలో అతను సిద్ధహస్తుడని కొనియాడాడు. అవసరం లేని సమయంలో రిస్క్ షాట్లు ఆడకపోవడమే అతని బలం అని వివరించాడు. ఇంగ్లండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్‌తో పోలిస్తే రూట్ ప్రత్యేకత స్పష్టంగా కనిపించిందని కుంబ్లే అభిప్రాయపడ్డాడు. పరిస్థితులు సహకరించని పిచ్‌పై కూడా బ్రూక్ టీ20 తరహా షాట్లు ఆడేందుకు ప్రయత్నించాడని, రూట్ మాత్రం వన్డే బ్యాటింగ్‌కు ఆదర్శంగా నిలిచే ఇన్నింగ్స్ ఆడాడని పేర్కొన్నాడు. రూట్, విరాట్, రోహిత్ విజయాల వెనుక ఉన్న అసలు రహస్యం కూడా ఇదేనని కుంబ్లే చెప్పాడు. ఈ ముగ్గురు ముందే షాట్ నిర్ణయించుకోరని, బంతిని చూసి స్పందిస్తారని వివరించాడు. తక్కువ రిస్క్‌తో ఎక్కువ పరుగులు ఇచ్చే షాట్లనే ఎంచుకుంటారని తెలిపాడు. అలాంటి ఆటతీరు జట్టుకు కూడా ఎంతో ఉపయోగపడుతుందని కుంబ్లే అభిప్రాయపడ్డాడు.

# ‘ఏక్ దిన్’( అమెజాన్ ప్రైమ్) మూవీ రివ్యూ!

తెలుగు తమిళ మలయాళ భాషల్లో సాయి పల్లవికి ఎంతో క్రేజ్ ఉంది. సాయిపల్లవి ఒక కథకు ఓకే చెప్పిందంటే, ఆ కథలో ఏదో బలమైన పాయింట్ ఉండి ఉంటుందని అభిమానులు భావిస్తూ ఉంటారు. అలాంటి సాయిపల్లవి తొలిసారిగా ఒక హిందీ సినిమా చేసింది. ఆ సినిమా పేరే ‘ఏక్ దిన్’. ఆమిర్ ఖాన్ తనయుడు జునైద్ ఖాన్ కథానాయకుడిగా నటించిన ఈ సినిమా, మే 1వ తేదీన థియేటర్లకు వచ్చింది. ఈ సినిమా ఓటీటీ హక్కులను ‘అమెజాన్ ప్రైమ్’ దక్కించుకుంది. ఈ రోజు (జులై 17) నుంచి ఈ సినిమా హిందీతో పాటు ఇతర భాషల్లో అందుబాటులోకి వచ్చింది. దినేష్ (జునైద్ ఖాన్) ఒక సాఫ్ట్ వేర్ సంస్థలో పనిచేస్తూ ఉంటాడు. అదే ఆఫీసులో మీరా రంగనాథ్ (సాయిపల్లవి) వర్క్ చేస్తూ ఉంటుంది. ఆమెను చూడగానే అతను మనసు పారేసు కుంటాడు. అయితే ఆమె ఆ సంస్థకి చెందిన ‘నకుల్’ (కునాల్ కపూర్)తో చనువుగా ఉండటం చూసి చాలా ఆవేదన చెందుతూ ఉంటాడు. నకుల్ తన భార్య ‘రీతూ’ (జెన్నిఫర్ ఇమ్మాన్యుయేల్)తో విడాకులు తీసుకోనున్నట్టు మీరాతో చెబుతాడు. మీరా పట్ల తనకి గల ప్రేమను వ్యక్తం చేస్తాడు. మీరాకి ‘జపాన్’ను చూడాలనే కోరిక చిన్నప్పటి నుంచి బలంగా ఉంటుంది. ఆ విషయం నకుల్ కి తెలుసు. ఆ ఏడాది తాము టార్గెట్ రీచ్ అయ్యా మంటూ, అతను ఎంప్లాయిస్ ను జపాన్ తీసుకుని వెళతాడు. అక్కడ నకుల్ తో మీరా మరింత సాన్నిహిత్యంగా ఉండటం చూసి, దినేష్ బాధపడ తాడు. అయితే అనుకోకుండా అక్కడికి నకుల్ భార్య ‘రీతూ’ వస్తుంది. ఆమె గర్భవతి అని మీరాకి తెలుస్తుంది. రీతూకి విడాకులు ఇవ్వనున్నట్టు తనకి నకుల్ చెప్పింది అబద్ధమని గ్రహిస్తుంది. తనని నకుల్ మోసం చేయడాన్ని తట్టుకోలేని మీరా, విపరీతంగా తాగేసి ప్రమాదానికి గురవుతుంది. ఆమెను హాస్పిటల్లో చేరుస్తాడు దినేష్. ఆమె తన గతాన్ని మరిచిపోయిందనీ, 24 గంటల తరువాత గతం గుర్తుకు వస్తుందని డాక్టర్లు చెబుతారు. అయితే గతం గుర్తుకు వచ్చిన తరువాత, ఈ 24 గంటలలో ఏం జరిగిందనేది ఆమెకి ఎంతమాత్రం గుర్తుకురాదని అంటారు. అప్పుడు దినేష్ ఏం చేస్తాడు? ఒక్కరోజుపాటు తనతో మీరా ప్రేమగా ఉన్నా చాలనుకున్న అతని కోరిక నెరవేరుతుందా? ఆ రోజు తరువాత, దినేష్ తో గడిపిన క్షణాలు ఆమెకి గుర్తుంటాయా? అనేది మిగతా కథ. శ్రీమంతుడైన ఒక యువకుడు తన ఆఫీసులో పనిచేసే ‘మీరా’పై కన్నేస్తాడు. తన భార్య మంచిది కాదంటూ, మీరాకి దగ్గరయ్యే ప్రయత్నం చేస్తాడు. జపాన్ చూడాలనే ఆమెలోని కోరికను తనకు అనుకూలంగా మార్చుకుంటాడు. మిగతా ఎంప్లాయిస్ తో పాటు అక్కడికి తీసుకుని వెళతాడు. ఆమెను సొంతం చేసుకోవడానికి రంగాన్ని సిద్ధం చేస్తాడు. అతని నిజస్వరూపం తెలుసుకున్న మీరా ప్రమాదానికి గురవుతుంది. ఆమెను మౌనంగా ఆరాధిస్తూ అనుసరిస్తూ వస్తున్న దినేష్ ఏం చేస్తాడు? అనే అంశం చుట్టూ నడిచే కథ ఇది. ఈ కథ అంతా మీరా నకుల్ దినేష్ చుట్టూ తిరుగుతుంది. ప్రేమ పేరుతో ఆకర్షించే నకుల్, ప్రేమ అనుకుని ఆకర్షణ దిశగా పరిగెత్తే మీరా, ఆమె ప్రేమ కోసం ఎంతకాలమైనా ఎదురు చూడొచ్చునని భావించే దినేష్ పాత్రలు ఈ కథలో ప్రధానమైనవి. కథను మొదటి నుంచి చివరి వరకూ నడిపించేంత కీలకమైనవి. తెరపై ఎక్కువ గా ఈ మూడు పాత్రలు మాత్రమే కనిపించినా, ఎక్కడా బోర్ అనిపించదు. ప్రతి సన్నివేశంలోని ఫీల్ కనెక్ట్ అవుతుంది. జీవితంలో ఎవరు ఎలాంటి వాళ్లు అనేది తెలియాలంటే అవసరమో .. ఆపదో రావాలంటారు. అప్పుడే మనతో నిలబడేదెవరో .. మనలను నిలబెట్టేదెవరో అర్థమైపోతుంది. సరిగ్గా ఆ పాయింట్ ను టచ్ చేస్తూనే దర్శకుడు ఈ కథను ముందుకు తీసుకుని వెళ్లాడు. నిజమైన ప్రేమను పంచే మనసును .. వాళ్ల పలకరింపును .. స్పర్శను మరిచిపోవడం అసాధ్యమనే విషయాన్ని దర్శకుడు ఆవిష్కరించిన విధానం గొప్పగా అనిపిస్తుంది. సాయిపల్లవి నటన ఈ సినిమాకి హైలైట్ అని చెప్పాలి. ఆడంబరాలు .. ఆకర్షణలు కాదు, ప్రేమించడానికి మంచి మనసు ఉండాలని నిరూపించే పాత్రలో జునైద్ కూడా నీట్ గా చేశాడు. అవసరం .. అవకాశం తప్ప మనిషికీ .. మనిషికి మధ్య మరేమీ ఉండదనే పాత్రలో కునాల్ నటన కూడా ఆకట్టుకుంటుంది. ఫొటోగ్రఫీ .. నేపథ్య సంగీతం .. ఎడిటింగ్ .. లొకేషన్స్ ఈ కథను మరింత సపోర్టు చేస్తూ సాగుతాయి.జీవితంలో మనలను ప్రేమించే మనిషంటూ ఒకరి ఉంటే, ఆ ప్రయాణం ఎంతో అందంగా అనుభూతి మయంగా ఉంటుంది. అలాంటి ప్రేమను అర్థం చేసు కోలేకపోతే ఆ వెలితి వెంటాడుతూ ఉంటుంది. నిజమైన ప్రేమ నిస్వార్థమైన ప్రేమ ఓడిపోయిన దాఖలాలు దాదాపుగా లేవని నిరూపించే ఈ కథ, ఫ్యామిలీ ఆడియన్స్‌కి తప్పకుండా కనెక్ట్ అవుతుంది.




# జానీ మాస్టర్‌కు ఫెడరేషన్ షాక్.. షోకాజ్ నోటీసు, బహిష్కరణ

**ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌కు ఫెడరేషన్ షోకాజ్ నోటీసు**

**ఫెడరేషన్ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారని ఆరోపణ**

**జానీ మాస్టర్‌తో ఏ సినిమాకూ సహకరించబోమని ప్రకటన**

**ఏడు రోజుల్లో వివరణ ఇవ్వాలని, బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆదేశం**

ప్రముఖ సినీ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌పై తెలుగు చలనచిత్ర కార్మిక సమాఖ్య (ఫెడరేషన్) కఠిన చర్యలకు ఉపక్రమించింది. ఫెడరేషన్ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలపై ఆయనకు షోకాజ్ నోటీసు జారీ చేయడంతో పాటు, తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఆయనపై దేశవ్యాప్త బహిష్కరణ విధిస్తున్నట్లు సంచలన ప్రకటన చేసింది. జూలై 12న జానీ మాస్టర్ చేసిన వ్యాఖ్యలు, ఆయన ప్రవర్తన సమాఖ్య ప్రతిష్ఠను దిగజార్చేలా ఉన్నాయని ఫెడరేషన్ పేర్కొంది. ఈ అంశంపై వివరణ ఇచ్చేందుకు జూలై 14న విచారణకు హాజరుకావాలని ఆదేశించినప్పటికీ ఆయన గైర్హాజరైనట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో, ఏడు రోజుల్లోగా లిఖితపూర్వక వివరణతో పాటు బహిరంగ క్షమాపణ చెప్పాలని నోటీసులో స్పష్టం చేసింది. ఆదేశాలను బేఖాతరు చేస్తే మరిన్ని కఠిన క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించింది. సమాఖ్య తీసుకున్న ఈ నిర్ణయం వల్ల జానీ మాస్టర్ పనిచేసే ఏ చిత్రానికైనా, ఏ భాష చిత్ర పరిశ్రమలోనైనా కార్మికులు సహకరించ బోరని ఫెడరేషన్ స్పష్టం చేసింది. ఈ పరిణామం ఆయన వృత్తిగత కెరీర్‌పై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. మరోవైపు, డ్యాన్సర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలి హోదాలో ఉన్న జానీ మాస్టర్ భార్య సుమలత వ్యవహారశైలిపై కూడా ఫెడరేషన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇటీవల తెలుగు ఫిల్మ్ అండ్ టీవీ డ్యాన్సర్స్ అసోసియేషన్‌లో జానీ మాస్టర్, శేఖర్ మాస్టర్ వర్గాల మధ్య చోటు చేసుకున్న వాగ్వాదానికి సంబంధించిన దృశ్యాలు సామాజిక



మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. ఫెడరేషన్ అనుమతి లేకుండా సుమలత ఉప ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం వంటి చర్యలే ఈ వివాదానికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. అయితే, మెగాస్టార్ చిరంజీవి జోక్యంతో తమ మధ్య విభేదాలు తొలగిపోయాయని, ‘విశ్వంభర’ చిత్ర సెట్స్‌లో అంతా సర్దుకుందని జానీ మాస్టర్ వివరణ ఇచ్చారు. అయిన ప్పటికీ, ఫెడరేషన్ తాజా చర్యలతో ఈ వివాదం మరోసారి తీవ్రరూపం దాల్చింది.

# తెలుగు ఇండస్ట్రీని ఆకాశానికెత్తిన రకుల్ ప్రీత్.. బాలీవుడ్‌పై తీవ్ర విమర్శలు

**టాలీవుడ్, బాలీవుడ్ పనివిధానంపై రకుల్ ఆసక్తికర వ్యాఖ్యలు**

**బాలీవుడ్ కంటే తెలుగు ఇండస్ట్రీలోనే ఐక్యత ఎక్కువన్న నటి**

**టాలీవుడ్‌లో ఒకరినొకరు ప్రోత్సహించుకుంటారని ప్రశంస**

**బాలీవుడ్‌లో అసూయ, నెగెటివ్ పీఆర్ సర్వసాధారణమని వ్యాఖ్య**



టాలీవుడ్, బాలీవుడ్ చిత్ర పరిశ్రమల పనితీరుపై కథానాయిక రకుల్ ప్రీత్ సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమలోని సహకార స్ఫూర్తిని కొనియాడిన ఆమె, బాలీవుడ్‌లో మాత్రం అభద్రతాభావం, అసూయ వంటి ధోరణులు ఎక్కువగా కనిపిస్తాయని అభిప్రాయపడ్డారు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న రకుల్, తన సినీ ప్రయాణం మొదలైన తెలుగు చిత్ర పరిశ్రమపై ప్రశంసలు కురిపించారు. “టాలీవుడ్‌లో ఒకరి సినిమాలను మరొకరు బహిరంగంగా ప్రోత్సహిస్తారు. తోటి నటీనటుల చిత్రాల ట్రైలర్లను వడుదల చేయడం, వేడుకలకు హాజరవ్వడం వంటివి ఇక్కడ సాధారణం. వృత్తిపరమైన పోటీ ఉన్నప్పటికీ, ఒకరి విజయాన్ని మరొకరు మనస్ఫూర్తిగా ఆస్వాదిస్తారు ”అని ఆమె పేర్కొన్నారు. ఈ విషయం లో బాలీవుడ్ పరిస్థితి భిన్నంగా ఉంటుందని, అక్కడ అసూయ, అభద్రతాభావం కారణంగా పరస్పర సహకారం చాలా తక్కువని ఆమె అన్నారు. కొందరు కావాలనే ఇతరులపై ప్రతికూల ప్రచారాలు (నెగెటివ్ పీఆర్ క్యాంపెయిన్లు) నిర్వహిస్తారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. “తెలుగు పరిశ్రమలో ఐక్యత, సహృద్భావం మెండుగా ఉంటాయి. ఈ లక్షణాలను హిందీ పరిశ్రమ కూడా అలవర్చుకుంటే అది మరింత బలోపేతం అవుతుంది” అని రకుల్ సూచించారు. గతంలోనూ అల్లు అర్జున్, మహేశ్ బాబు వంటి అగ్ర హీరోల వినయాన్ని, వృత్తి పట్ల వారికున్న నిబద్ధతను ఆమె కొనియాడారు. దక్షిణాదిలో గడించిన అనుభవాలే తన కెరీర్‌ను తీర్చిదిద్దాయని, ఇక్కడి ప్రేక్షకుల ఆదరణ వల్లే తాను ఈ స్థాయిలో ఉన్నానని ఆమె కృతజ్ఞత చాటుకున్నారు. రకుల్ చేసిన ఈ వ్యాఖ్యలపై సామాజిక మాధ్యమాల్లో విశేష స్పందన లభిస్తోంది. ముఖ్యంగా తెలుగు ప్రేక్షకులు ఆమెపై ప్రశంసలు కురిపిస్తున్నారు. తన ఎదుగుదలకు తోడ్పడిన పరిశ్రమ పట్ల ఆమె చూపిన గౌరవానికి నెటిజన్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

Edited, Printed,Published and Owned by Vadla Madhusudhan chary, H. NO. 42-397 Anjaiah- Nagar, Behind Hanuman temple, ALLWYN COLONY Medchal Malkajgiri, Telangana 500037,
Printed at NALIVELLI EXPRESS, PUBLISHED FROM HNo1-1A9T-10,Main road, pattikonda kurnool, Andhrapradesh 518380, Cell.No.9966555449